నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం జులై 23, 2024
www.navatelangana.com

మౌలిక సౌకర్యాల కోసం సత్వర చర్యలు చేపట్టాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో పారిశుధ్యం, త్రాగు నీటి సమస్యలను పరిష్కారానికై సత్వర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. వర్షకాలంలో పారిశుధ్య సమస్య రాకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇందుకోసం ఎప్పటికప్పుడు చెత్తచెదారం, మురికి నీరు నిల్వకాకుండా పారిశుద్ధ కార్మికులను అప్రమత్తం చేయాలన్నారు. కలుషిత నీరు సరఫరా కాకుండా పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. మౌళిక సౌకర్యాల పనులను వేగవంతం చేయాలన్నారు. పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి, కమిషనర్ టీ.శ్రీనివాస్ తదితర కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 75వ మహోత్సవంలో ఎమ్మెల్యే హాజరైయ్యారు. మొక్కలను నాటి పంపిణీ చేశారు. 2019లో మొక్కలను నాటి వాటి పెంపకానికి ప్రత్యేకంగా కృషి చేసిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధి ఎర్రబోయిన రాజశేఖర్‌ను ఎమ్మెల్యే అభినందించారు.



రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీలో భాగంగా మాఫీ కాని రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట, రాయపర్తి, కొలన్‌పల్లి సొసైటీ పరిధిలోని రుణమాఫీ అయిన ఆయా గ్రామాలకు చెందిన 44మంది రైతులకు రూ.34లక్షల20వేల కొత్త పంట రుణాల చెక్కులను రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ ద్వారా రైతులకు చేరిన డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న చిన్న సమస్యల వల్ల ఆలస్యం జరుగుతుందని చెప్పారు. రుణ మాఫీ కానీ రైతులు నేరుగా వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్తే సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యేలా అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంక్ సిబ్బంది సహకరించాలని సూచించారు.ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరుణ,పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు దేవేందర్‌రావు, పాక్స్ డైరెక్టర్లు, బ్యాంక్ మేనేజర్ సమత తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్
- కరీమాబాద్ పాఠశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కరీమాబాదులోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని నెలకొన్న సమస్యలను ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ కరీమాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని,చిన్నపాటి వర్షానికి పాఠశాల మొత్తం నీరు నిల్వ ఉండి బురదమయంగా మారి విద్యార్థులు పాఠశాలలోనికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. 600మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో కనీసం పీఈటీని కూడా నియమించలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పీఈటీతో పాటు హిందీ ఉపాధ్యాయున్ని, రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రశాంత్ కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, తాగునీరు అందించాలన్నారు. స్కావెంజర్ పోస్టును భర్తీ చేయాలని, విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ నిర్మించాలన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెంచుకొని పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వరుణ్, ప్రదీప్, ఆకాష్, మణిదీప్, అనూష, మనస్విని పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ 0సత్య శారద అన్నారు. కలెక్టరేట్ కన్వరెన్స్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో వివిధ సమస్యలపై మొత్తం దరఖాస్తులు 123వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిశీలించి ఎండార్స్ చేసి ఇస్తూ పరిష్కరించేందుకు వీలున్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఆయా మండలాల ప్రత్యేక అధికారులు మీసేవ కేంద్రాలలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజావాణి వేదికగా జిల్లా కలెక్టర్‌చే ఇంటింటా ఇన్నోవేషన్ గోడ పత్రికను విడుదల చేశారు.



మొదటి హెచ్చరికను దాటిన గోదావరి

అప్రమత్తమైన అధికారులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడిఏ

ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద సోమవారం సాయంత్రం నాటికి గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరికను దాటి రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహిస్తుంది. సాయంత్రం ఏడు గంటల సమయానికి 15. 710 మీటర్ల ఎత్తులో గోదావరి వరద చేరింది. రెండో ప్రమాద హెచ్చరిక 15.830 మీటర్ల చేరితే రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేస్తారు. కాగా రెండవ ప్రమాద హెచ్చరిక కు కేవలం 120 సెంటిమీటర్లు మాత్రమే ఉంది. ఈ రాత్రి రెండో హెచ్చరికను కూడా వరద ఉధతి దాటి అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు ప్రమాదం హెచ్చరికలు వరద ఉధతి దాటితే అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమవుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాభావం ఉన్నందున వరద పెరిగే అవకాశం ఉందని గోదావరి సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ వద్ద వరద ప్రవాహం 80మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుండగా అధికారులు మూడు రోజులుగా అన్ని గేట్ల ఎత్తి ఉంచారు .గత మూడు రోజుల నుండి ముసురు ఉండడంతో ప్రజలు ఇండ్లలోనే ఉండిపోయారు. కాగా సోమవారం కాస్త తెరుపు ఇవ్వడంతో ప్రజలు రైతులు వారి పనుల్లో నిమగ్నమయ్యారు.

జ్వరాలను నిర్లక్ష్యం చేయొద్దు

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యమున

నవతెలంగాణ-మంగపేట



వర్షాకాలంలో వచ్చే జ్వరాలను నిర్లక్ష్యం చేయొద్దని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. చంచుపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని శనిగకుంట గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ గ్రామంలోని 145మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 42మంది జ్వరపీడితులను గుర్తించి మందులు పంపించేసినట్లు తెలిపింది. మండలంలో గత నాలుగు రోజులుగా విపరీతమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాగు నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని, అయితేకాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. కలుషిత ఆహారాన్ని తీసుకోవద్దన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ కలరా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాద ఉంటుందని తెలిపారు. జ్వరం వస్తే అలసత్వం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం సారమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

జంపన్నవాగు, ముంపు ప్రాంతాల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం చింతల్ క్రాస్, మేడారం పరిసరాల్లోని జంపన్న వాగు ముంపు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లు పునరుద్ధం కాకుండా ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలను తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని వాగులు చెరువులు కుంటలు నిండుకుండలా మారాయని తహసీల్దార్ ఎంపీడీవో, అధికారులు గుంపు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు గ్రామాలను సందర్శించి గర్భిణులకు సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల టైం కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశానికి తరలించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రానున్న మూడు రోజులు మరింత ఇష్టమైనవన్నీ అధిక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, గ్రామపంచాయతీ, వైద్యశాఖ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఎస్పి శబరీష్, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, డీఎస్పీ రవీందర్, పస్రా సిఐ గద్ద రవీందర్, తహసిల్దార్ తోట రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అరేం లచ్చు పటేల్, మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ఆషాడం మల్లన్న, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు బత్తిని రాజు గౌడ్, సీతక్క యువసేన అధ్యక్షుడు చర్ప రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, నాయకులు ఇప్ప నాగేశ్వరరావు, పీరీల వెంకన్న, తండాల శ్రీనివాస్, మేడారం యూత్ అధ్యక్షులు రానా రమేష్ పాల్గొన్నారు.



వాజేడు :వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో సోమవారం పర్యటించారు. వాజేడు మండలాన్ని చేరుకున్న ఆమె పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి వరద ఉధతిని పరిశీలించారు. అనంతరం బొగత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బొగత జలపాత అందాలను తిలకించారు. బొగత అందాలను చూసిన ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ, బోగత అభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు.వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. ఆమె వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, టిఎస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్, జాదవ్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ :ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని వరద పంపు ప్రాంతాల్లో సోమవారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి సీతక్క పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. మండలంలోని ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరి నది, మండల కేంద్రంలోని వాడవాడ,సామాజిక ఆస్పత్రిని పరిశీలించారు. ముందుగా సామాజిక ఆస్పత్రిలోని ఐసీయూ, ఇంటెన్సికేర్ యూనిట్‌లో వరద ముంపు ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది గర్భిణులతో మాట్లాడారు. వాజేడు, వెంకటాపురం(కె) తదితర ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణులకు మంత్రి రొట్టెలను పంపిణీ చేశారు.వరద ముంపు ప్రాంతాల నుంచి ఏ సమాచారం వచ్చినా వెంటనే తెలిపాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గోదావరి, వాగుల వల్ల ఇబ్బంది ఉన్న గ్రామాల్లోకి అధికారులు ఇప్పటి వరకు వెళ్లి అన్ని రకాల సేవలు ముమ్మరం చేశారన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వెంటనే చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను ఆదేశించారు. అనంతరం ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరి రెండు కిలోమీటర్ల మేర ప్రవహిస్తుండడంతో దానిని సీతక్క పరిశీలించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డీఎంహెచ్ఓ అప్పయ్య ఓఎస్‌డీ మహేష్ బాబా సాహేబ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని ధర్నా

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం, గతంలో సమ్మె సందర్భంగా హెల్త్ కమిషనర్ హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇచ్చేందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం చేసి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గతంలో 15రోజులు సమ్మె చేసినప్పుడు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు, కమిషనర్‌తో జరిగిన చర్చల హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాల సమస్యలపై ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రకటన జారీ చేయాలన్నారు. అన్నారు. కమిషనర్ హామీ ఇచ్చిన ప్రకారం రిజిస్టర్స్, రికార్డులు వెంటనే ఇవ్వాలని, రూ.50లక్షలు ప్రమాదం భీమా, మట్టి ఖర్చులు యాభై వేల రూపాయలు ఇస్తామని కమిషనర్ హామీ కూడా నేటికీ సర్క్యులర్ ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో మాదిరిగా ప్రతి నెలా రెండో తేదీన వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వాలన్నారు. ఆశాలకు జాబ్ చార్ట్ రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, శ్రావ్య, నాగమణి, శోభ, రాజ్యలక్ష్మి, కవిత, ప్రభావతి, కనకలక్ష్మి, జ్యోతి, దేవేంద్ర, సమ్మక్క, కుమారి, రాధ, మాధవి, సౌజన్య, సుధారాణి, సరిత, రజిత, అరుణ, పార్వతి, సవిత, అనిత, సంధ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనమివ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్



ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం అందజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముఖ్యర రామస్వామి అన్నారు. వరంగల్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశవర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33ఏండ్ల నుండి మైదాన ప్రాంతంలో జిల్లాలో 13ఏండ్ల నుండి పని చేస్తున్నారని అన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారని అన్నారు. రిజిస్టర్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పని చేయడం ద్వారా వర్కర్స్‌కు బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర వ్యాధులకు సంబంధించిన మందులను ప్రజలకు అందిస్తు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు వివరిస్తున్నారన్నారు. వీటితో పాటు గర్భిణులు, బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు కరోనా మామారి కాలంలో కరోనాకు భయపడకుండా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు కూడా ప్రకటించారని తెలిపారు. అన్ని పనులు నిర్వహిస్తున్న ఇంతటి సీనియార్టీ సేవలందిస్తున్న ఆశా వర్కర్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకిస్తున్న పారితోషకాలకు నెలకు రూ.18వేల పెంచి పిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ రాణి, వజ్ర, ఉషారాణి, సుజాత, మాధవి, లత, రమ, పద్మ మాధవి, రమాదేవి, మరియా, రజిత, ఆయుష, రాజేశ్వరి, కారుణ్య, స్వప్న, రమా తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరందిస్తాం

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- మొదటి దశలో కొద్దిమేరకే పనులు పూర్తి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

చలివాగు ప్రాజెక్టులోని సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారులోని మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ఆయకట్టుకు నీటివిడుదల కార్యక్రమం సోమవారం నీటిపారుదల శాఖ అధికారులు చేపట్టగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్ఆర్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తు పనుల కొరకు వేసంగి సీజన్లో రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించిన, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల మొదటిదశలో కొద్దిమేరకే సిమెంట్ లైనింగ్ పనులు పూర్తయ్యాయని మొదటి పంట పూర్తయ్యాక అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మిగులు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయకట్టుకు విడుదల చేసిన సాగునీటితో నాట్లు వేసుకుని పంటలు పండించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాగునీటిని అధికారులు నీరువృథా కాకుండా చివరివరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే అతనిని మార్చివేసి డబ్బులు దుర్వినియోగం కాకుండా సిమెంటు లైనింగ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ గిరిధర్, ఏఈ అమత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, బోనెపల్లి రఘుపతి రెడ్డి, చిందంరవి, కృష్ణమూర్తి, రవీందర్, ఈశ్వర్, కుమారస్వామి, ప్రభాకర్, కట్టయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాగ్దేవి విద్యాపీఠం సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-నయీంనగర్



వాగ్దేవి విద్యాపీఠ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వడ్డేపల్లి సాయి సేవా ట్రస్ట్ అనాథ పిల్లలకు ఫౌండేషన్ కంప్యూటర్ సంబంధించిన పుస్తకాలను సొసైటీ చైర్మన్ నల్ల వాసుదేవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లలు చదువుల్లో అన్నిరంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో వాగ్దేవి విద్యాపీఠ సొసైటీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో క్రెడాయ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి, స్పందన చైర్మన్ రంగయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

28 నుండి దూరవిద్య పీజీ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం అందిస్తున్న పీజీ ఎం ఎ , ఎంకాం కోర్సుల ప్రథమ సెమిస్టర్ ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం 2023-24 విద్యార్థుల కాంటాక్ట్ తరగతులు జులై 28 నుండి మొదలవుతాయని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం సంచా లకులు ఆచార్య వల్లూరి రామచంద్రం ఒక ప్రకటన లో తెలిపారు. మొదటి దఫా ఎంఎ పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ సోషియాలజీ ఎం కామ్ జరుగుతాయని తెలిపారు . ఇతర కోర్సుల తరగతులు కూడా త్వరలో ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకొని తరగతులకు తప్పనిసరి హాజరు కావాలని ఆచార్య వల్లూరి రామచంద్రం పేర్కొన్నారు.

అర్హులైన రైతులు రైతుబీమా చేసుకోవాలి

నవతెలంగాణ-దామెర

కొత్తగా తెలంగాణ పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మండలంలో 1196 మంది ఉన్నారని అర్హత గల రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సోమవారము రైతు వేదికలో తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు గల వారు అర్హులని దీనికి ఆధార్ కార్డు ప్రమాణికంగా పరిగణిస్తారని తెలిపారు. రైతు బీమాకి రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తుపై సంతకం చేయాలని సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌ను రైతు వేదికలోని ఏఈఓ లకు అందజేయాలని తెలిపారు. గతంలో బీమా కి దరఖాస్తు చేసుకొని రైతులు సైతం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఆగస్టు 5 లోపు అందజేయాలని కోరారు.

పెద్దకోడెపాకలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన కోగీల సాంబయ్య, శాయంపేటకు చెందిన రంగు రాధమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించి మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, మార్కండేయ, కట్టయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాదకర వంతెన రహదారిని పరిశీలించిన : కలెక్టర్

నవతెలంగాణ-పరకాల



రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్ష తాకిడితో పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు చలివాగు బ్రిడ్జి రహదారి కుంగి గుంతపడి ప్రమాదకరంగా మారడంతో గుర్తించిన అధికారులు హెచ్చరిక బోర్డులను సోమవారం ఏర్పాటు చేసి మరమ్మత్తు పనులు చేయిస్తుండంతో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జ్ రహదారి ఎందుకు కుంగింది అందుకు నాణ్యతలోపాలే ప్రధాన కారణమని నేషనల్ హైవే డిఈ కిరణ్ కుమార్‌ను అడిగి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నేషనల్ హైవే ప్రధాన రహదారి కావడంతో భారీవాహనాలు, ప్రయాణికులు తరచుగా ప్రయాణిస్తారు మళ్లీవర్షాలు కురిస్తే ప్రమాదం జరగకుండా నాణ్యతతో రహదారి మరమ్మతులు చేపట్టి బ్రిడ్జిపై రాకపోకలను కొనసాగించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వెంటనే సంబంధితశాఖ అధికారులు కాంట్రాక్టర్లతో కుంగి గుంతపడిన రహదారికి మరమ్మత్తుల పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, తహశీల్దార్ వెంకట భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



భారీగా కురుస్తున్న వర్షాలు కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ వర్ష ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాలలో తగిన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ జిల్లాలో వర్షప్రభావం, ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భారీవర్షాల వరద ఉధృతి కారణంగా చెరువులు, కుంటలు నిండాయని, సాగునీటి పారుదల శాఖ అధి కా రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయకట్టు కింద పొలాలకు నష్టంవాటిల్ల కుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు కట్టలు తెగే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదా రుల వంతెనలు ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని అధికారులని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు జరగాలని డిపిఓ లక్ష్మీ రమాకాంత్‌ను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఎవరు ఉండకూడదని, శిథిల భవనాల్లో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు, వారి బంధువుల ఇళ్లకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్యులు సిబ్బంది 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర బాధితులు ఉన్నట్లయితే వారికి వైద్య సేవలను అందించేవిధంగా ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వేచేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

అదేవిధంగా విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సాగునీటిపారుదల, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బంది 24గంటలపాటు విధుల్లో అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట 'ఆశ'ల ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ బంగ్లా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి గంటపాటు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఆశల ఐక్యత వర్థిల్లాలి, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పారితోషికంలో లేని పనులను ఆశాలతో చేయించవద్దంటూ సిఐటియు జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 ఏళ్లుగా, మైదాన ప్రాంతంలో గత 19ఏళ్లుగా నుంచి పనిచేస్తున్నారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారనీ రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బిపి షుగర్ థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు.తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు.వీటితోపాటు గర్భిని బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. కరోనా మహమ్మరి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశావర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందని ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా పరీక్షలు నిర్వహించి వారి జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూస్తే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని రమేష్ గుర్తుచేశారు.

అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్తసమస్యలు తీసుకురావడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్‌వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషికాలు చెల్లించాలని అన్నారు.

అసెంబ్లీపార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు డబ్బులు వెంటనే చెల్లించాలి. టెన్త్, ఓపెన్‌టెన్త్, ఇంటర్, ఓపెనింగ్ ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూపు-1,2 తదితర పరీక్షల సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకుడబ్బులు చెల్లించాలని, పని భారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఫిక్స్ వేతనం కోసం ఈనెల 30న నిర్వహించే ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమేష్ ఆశలకు పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు ఆశాయూనియన్ నాయకులు సిహెచ్.రాజేశ్వరి, పద్మ, శోభ, పుతిలి, సరిత, నవమని, రజిత, కె.కల్పన, శోభ నావమని శ్రీవాణి, యకుబి, పద్మలతోపాటు జిల్లాలోని వివిధ పిహెచ్‌సీల నుండి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలుగవ డివిజన్‌లో ఎమ్మెల్యే నాయిని విస్తృత పర్యటన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం 4వ డివిజన్ అక్షర కాలనీ, లోటస్‌కాలనీ, జ్యోతిబస్‌నగర్‌లో విస్తృతంగా పర్యటించారు.స్థానికంగా అభివృద్ధి కావలసిన పనులు పేరుకుపోయిన చెత్తాచెదారం పట్ల తీవ్రంగా అసహనంవ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు వెలగడంలేదని తెలియజేయడంతో వెంటనే సంబంధిత అధికారికి ఫోన్‌ద్వారా జరిగిన విషయాన్ని వివరించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లోటస్‌కాలనీ, అక్షయకాలనీలకు వర్షాలు తగ్గిన వెంటనే పూర్తిస్థా యిలో అంతర్గతరోడ్లనిర్మాణాలు జరుగుతాయని ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు. అభివృద్ధిపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా కూడా వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిస్థాయిలో అమలుచేసి మళ్లీ వస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల దృష్ట్యానగరంలో ఉన్నటువంటి సమస్యలపట్ల క్షేత్రస్థాయి నివేదికలు అందించాలని అధికారులను కోరారు. టాటా షో రూమ్ నుంచి జ్యోతి బసు కాలనీ మీదుగా ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న తరుణంలో తక్షణమే మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేయాలనీ ఆదేశించారు. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల బెడద లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

జ్యోతి బసు కాలనీ అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం రూ.15లక్షల ఎస్‌డిఎఫ్ నిధులను మంజూరు చేశారు.పెద్దమ్మగడ్డ పరిసర ప్రాంతాల్లో నగర మేయర్‌తో కలిసి వర్షాల ద్వారా వచ్చే వరద ఉధృతిని పరిశీలించారు. పెద్దమ్మగడ్డ, పాలెం ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణ మరమ్మత్తు కోసం తక్షణమే రూ.15లక్షల నిధులను మంజూరు చేశారు.

హెల్ప్‌డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి అనురాధ

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల రైతులు వ్యవసాయ రుణాల మాఫీ విషయంలో ఏవైన సమస్య లుంటే రైతునేస్తం హెల్ప్‌డెస్క్‌ను సద్వినియోగం చేసుకొని సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఏవో అడ్లూరి అనురాధ అన్నారు. మండల కేంద్రంలోని రైతునేస్తం హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతు సంక్షేమం కోసం ఇటీవల విడుదల చేసిన రైతు రుణమాఫీ విషయంలో ప్రతి రైతు సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. రుణమాఫీ, రుణమంజూరు విషయంలో తలెత్తిన చిన్నచిన్న తప్పిదాలను సరి చేసి రైతులకు సహకరించేందుకు ఈ హెల్ప్ డెస్క్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. రైతులకు అందుబాటులో ప్రత్యేకంగా ఒక ప్రతినిధిని ఏర్పాటు చేసి సందేహాల నివత్తికి సహకిరిస్తున్నట్లు ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కల్పన, భాస్కర్, క్రాంతి, అనూష, సంధ్య, కంప్యూటర్ ఆపరేటర్ తిరుపతి, రైతులు దయాకర్, ఆదినారాయణ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండలం వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు ఐనవోలు రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సహాయక కేంద్రం హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని ఏవో కవిత తెలిపారు. లక్ష రుణం ఉండి మాఫీ కానీ రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఫిర్యాదు అందించాలని పేర్కొన్నారు.

మధ్యాహ్నం భోజనంలో పురుగులు

నవతెలంగాణ-ధర్మసాగర్



మధ్యాహ్న భోజనంలో పురుగులు కలంకలంరేపిన ఘటన సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. మధ్యాహ్న భోజనంలో ఉడకని పురుగుల అన్నం పెడుతుండడంతో భోజనం చేశాక కడుపునొప్పితో బాధపడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి భోజనమే చేయాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో ఇంటి నుండి భోజనం చేయకుండా ఇక్కడికివస్తే, ఉడుకని పురుగుల భోజనం చేసే పరిస్థితి ఉందని విద్యార్థులు ఆవేదనవ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక హెచ్ఎం మురళిని వివరణ కోరగా మధ్యాహ్నం భోజనంలో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో భోజనాల పర్యవేక్షణ ఉండేదని అతను పదవీవిరమణ చేయడంతో ఒక్కొక్కవారం ఒక్కో ఉపాధ్యాయుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రతిరోజు వండిన ఆహారాన్ని ఉపాధ్యాయులు పరిశీలించిన అనంతరమే విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు. ఎక్కడో ఒక్క కాడ అప్పుడప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరగవచ్చని, ఎలాంటి పొరపాట్లు జరగలేదని స్పష్టంగా చెప్పలేమన్నారు. ఈ సంఘటనను విద్యార్థులు నా వరకు తీసుకురాలేదని వివరించారు. ఏది ఏమైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు

నవతెలంగాణ-శాయంపేట



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం పత్తిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు విడతల కరువు బత్యం బకాయి ఉందని, వెంటనే డిఏలను ప్రకటించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 10 వేల పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని, స్కావెంజర్లను నియమించాలని, పిఆర్సికమిటీ నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని, పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా రాజారాం, జిల్లా కార్యదర్శి పి.చంద్రయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరంగా పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 16 ఫిర్యాదులను ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అం దించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను, చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం



చెరువులు, కుంటలపై నిరంతరం నిఘా ఉంచాలి

కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి వర్షాల ప్రభావం వల్ల జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని అన్ని మండలాలలో అధికారులు అత్యవసర సేవలను అందించడానికి అందుబాటులో ఉన్నారన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, కాళేశ్వరం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులలో అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకి వదులుతునట్లు తెలిపారు. గ్రామాలలో చెరువులు కుంటలు నిండి కొన్ని చోట్ల మత్తడి పోస్తున్నాయని, చెరువుల వద్ద నిరంతర పటిష్ఠ నిఘా ఉంచాలని తెలిపారు. చెరువుల నీటి మట్టం, కట్ట పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఇరిగేషన్ అధికారులు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వరద ఉధతికి కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న ఇండ్లపై తహసీల్దార్లు, ఎంపిడివోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నివేదికలు ఇవ్వాలని, అదే విధంగా పంట పొలాలపై వ్యవసాయ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ విభాగాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. మండలాలలో తహసీల్దార్లు వర్షం కారణంగా కూలిపోయిన ఇండ్లు, ఇసుక మేటలు వేసిన పంట పొలాల వివరాల నివేదిక అందజేయాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ పంచాయితీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షానికి వంగిన, విరిగిపోయిన విద్యుత్ స్థంభాలను గుర్తించి వెంటనే మార్చే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల వ్యవసాయ క్షేత్రాల లో కిందకు వేలాడుతున్న కరెంటు వైర్లు ఉన్నాయని వాటన్నింటిని సరి చేయాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేయాలని అత్యవసర పరిస్థితిలో ప్రజలు కలక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లు 9030 632608, 18004251123 కు కాల్ చేయాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. చెరువులు, కుంటల పరిరక్షణకు ఇరిగేషన్ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నియోజకవర్గంలో గత సంవత్సరం జరిగిన పరిస్థితి పునరావతం కాకుండా ఇరిగేషన్ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, చెరువులు, కుంటలు పూర్తిగా నిండి జలకల సంతరించుకున్నాయన్నారు. చెరువు కట్టలకు గండ్లు ఏర్పడకుండా ఇరిగిషన్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. గండ్లు పడితే అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధంచేసుకొని అన్ని చెరువుల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. చెరువులుపూర్తిగా నిండి మత్తళ్లు పోస్తున్నాయని పేర్కొన్నారు. చెరువు కట్టల పరిరక్షణకు మత్తడి నీరు వెళ్ళడానికి రెండు ఫీట్లు తొలగించైనా చెరువు కట్టలను రక్షించాలని తెలిపారు. గత సంవత్సరం నియోజక వర్గంలో 124 చెరువులు తెగి వరదలు సంభవించి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం వాటిల్లిందని, రూ.28 కోట్లతో 124 చెరువుల మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వరదలను దృష్టిలో ఉంచుకొని మోరంచపల్లి వాగు వెంబడి చెట్లు తొలగించాలని జన్-కో అధికారులను ఆదేశించామని తెలిపారు. మోరంచ వాగు ప్రవాహం అధికంగా ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామాలలో తెగిపోయిన రోడ్లు, కల్వర్టులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రవాణా సేవలు పునరుద్దరణ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజలకు వరదల పట్ల అవగాహన కల్పించాలని అవసరమైతే తరలించడానికి పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రజలు బయటకు రాకూడదన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. చెరువుల మత్తళ్లకు ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తే తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో, లో లెవల్ వంతెనల వద్ద ప్రమాదం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాలలో సిబ్బందిని నియమించి పటిష్ఠ పహారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నిత్యం గస్తీ తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అత్యవసర సమయాలలో 100 నంబర్లకు ఫోన్ చేస్తే తగు చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. . ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, డీఆర్ డీవో నరేష్, ఇరిగేషన్ ఈఈలు వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్‌లో రూ.72 లక్షల రుణమాఫీ

ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్ రావు



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిష్టాత్మకంగా రైతులకు పంట రైతు ఋణమాఫీ చేసిన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిదిలో రూ.72,59, 881 లక్షలు రైతు రుణమాఫీ జరిగిందని పీఏసీఎస్ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు సొసైటీలో మొత్తం 4,529 మంది రైతులు సభ్యత్వం పొందగా, 298 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నట్లుగా తెలిపారు.ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో 135 మంది రైతులకు రూ.72 లక్షలు రుణమాఫీ పొందినట్లుగా తెలిపారు.అలాగే ఋణ ఖాతాలు డబ్బులు చెల్లించి క్లోజ్ అయినా నలుగురు రుణగ్రస్తులకు ఋణమాఫీ వర్తించినందున వారికి వచ్చిన మాఫీ సొమ్ము రూ.1,46,269 లక్షలను తిరిగి చెల్లించడం జరిగిందన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ర్ బాబు లకు రైతుల పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సంతోష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

428 మంది రైతులకు రుణమాఫీ.. కొత్త రుణాలు మంజూరు

బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి 428 మంది రైతు లకు రూ.లక్ష వరకు రూ.రెండు కోట్ల 33 లక్షల 81, వేల 150 మాఫీ అయినట్టు మేనేజర్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ సోమవారం 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష లోపు మొదటి విడతగా రైతులకు రుణమాఫీ చేయడంలో అందులో భాగంగా సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి 428 మంది రైతులకు రూ.రెండు కోట్ల 33 లక్షల 81 వేల 150లు మాఫీ అయినట్లు ఆయన తెలిపారు. రైతులకు కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్సోళ్లు కళ్లు తెరువాలే...

పదిలక్షల క్యూసెక్కుల నీళ్లకు తట్టుకుని నిలబడ్డది

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు పని అయిపోయిందని దుష్టచారం చేసిన కాంగ్రెస్ పాలకులు కళ్లు తెరిచి చూడాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ ను ఆయన సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రాజెక్టులోకి భారీగా నీరు వస్తుందని, సుమారు పది లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేసి నీటిని వధాగా పంపేస్తున్నారని ఆయన్నారు. ఈనాడు పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిన మేడిగడ్డ బ్యారేజ్ చరిత్ర సష్టిస్తోందన్నారు. అలాంటి బ్యారేజ్‌ని చూపి మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ సర్కార్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోతే లక్ష కోట్ల అవినీతి జరిగిందని బదనాం చేశారని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.83వేల కోట్ల ఖర్చు అయిందన్నారు. ఇందులో మూడు బరాజ్‌లు, వేల కిలోమీటర్ల పైప్‌లైన్‌లు, టన్నెల్‌లు, సబ్ స్టేషన్‌లతో పాటు భూసేకరణ కూడా ఉందన్న విషయాన్ని గుర్తించకుండా మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ఈ విషయం తెలియకుండా కేవలం మేడిగడ్డ బరాజ్‌కే లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు నమ్మించి ప్రజల ముందు దోషిగా నిలబెట్టే కుట్ర చేశారన్నారు. మేడిగడ్డ బరాజ్‌లో 85గేట్లు 86 పిల్లర్ల నిర్మాణానికి రూ.3600కోట్లు ఖర్చు అయ్యాయని, అందులో రెండు పిల్లర్లకు క్రాక్ వస్తే లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు ఎండి అలీమ్ ఖాన్, మహాదేవ్‌పూర్, తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, నాయకులు మనోహర్‌రావు, రమేష్ శంకర్ మోహన్ రెడ్డి, రాజిరెడ్డి మోహన్ రెడ్డి, మాధవరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎడపల్లి గ్రామంలోని ప్రాథమిక పాంశాల సమస్యలకు నిల యంగా మారింది. 28 మంది విద్యార్థులకు ఒక్కరే టీచర్ ఉన్నారు. తక్షణమే సంబంధించిన వాష్ రూమ్స్, వాటర్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యలన్నింటికీ కారణం ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడమేనని మహాదేవపూర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ పాఠశాలను సర్వే చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. మౌళిక సదుపాయాలు లేకపోవడం వల్ల అక్కడ ఉన్నటు వంటి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వాష్ రూమ్స్ సంబంధించి అవి కట్టినప్పటికీ అవి ఇంకా కూడా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, తక్షణమే విద్యార్థులకు వాష్ రూమ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా స్కూల్లో చదువుకునే విద్యార్థులకు సంబంధించి 28 మంది విద్యార్థులు ఉన్నారు ఈ 28 మంది విద్యార్థులకు ఒక్కరే టీచర్ ఉండడం వల్ల అందులో చదువుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. తక్షణమే అదనంగా ఇంకో టీచర్ నీ వెంటనే డిప్యేషన్ పైన నియమించాలన్నారు. పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు.

19 ఫీట్లకు చేరిన గణప సముద్రం నీటి సరస్సు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువులోకి 19 ఫీట్ల నీరు చేరింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఒక్క సారిగా మూడు ఫీట్ల నీరు చేరి ంది. గణప సముద్రం చెరువు మత్తడి పోయాలంటే ఇంకా 30 ఫీట్లు నీరు చేరవలసి ఉంది.

నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నిరుద్యోగ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- భూపాలపల్లి టౌన్



తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుని అనుమోజు వెంకన్న పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ నిరుద్యోగ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో గోసి గొంగడేసి ఆటపాటలతోని తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని. కాని తెలంగాణ కోసం పాటలు పాడినటువంటి ఆటలాడినటువంటి ఉద్యమకారులకు గత ప్రభుత్వం సాంస్కృతిక సారథిలో 550 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగతా కళాకారులకు మొండి చేయి చూపిందని. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో నిరుద్యోగ ఉద్యమ కళాకారులను ఆదుకొని సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని, మా బాధలు గాదలు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కి తెలియజేస్తూ కళాకారుల సమస్యల ప్రస్తావన తీసుకురావాలని కోరారు స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కవులు, కళాకారుల, ఉద్యోగాల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కళాకారులు ఉమ్మడి జిల్లాల నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక, ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్ చంద్ర, ఉపాధ్యక్షులు కొండ్ర కుమార్, సహాయ కార్యదర్శి సెగ్గం శ్రావణ్, జిల్లా కళాకారులు పుల్ల ప్రతాప్, దొగ్గెల దేవేందర్, దేవునూరి వేణు, దూడపాక దీవాకర్, జాడి రాజ్, సడవలి, కల్లేపల్లి సతీష్, జెట్టి శంకర్, శాస్త్రాల తిరుపతి, దూడపాక తిరుపతి, మురారి అనిల్, కనుకుంట్ల రాజశేఖర్, గడ్డం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని సూచించారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు.యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని, ఎంతోమంది జీవితాలు మధ్యంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడయినా గంజాయి సేవించినా, అమ్మినా, రవాణా చేసినా, ఏదేని డ్రగ్స్ సమాచారం గురించి తెలిస్తే సెల్ 87126 58111 కు సమాచారం ఇవ్వాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని, ప్రోత్సహకాలు అందిస్తామని పేర్కొన్నారు.

కాళేశ్వరం పుష్కరఘాట్‌ను సందర్శించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

భారీ వర్షాల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు కాళేశ్వరం పుష్కర ఘాట్‌ను సోమవారం సందర్శించి పలు సూచనలు చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రజలు జాలర్లు ఎవరు కూడా అత్యవసరం అయితేనే తప్ప బయటికి పోవాలని, భక్తులు గోదావరిలో స్నానాలు చేయరాదని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పూస్కుపల్లి గ్రామ ప్రజలకు అవసరం అయితే పునరావాస కేంద్రానికి రావాలని అవగాహన కల్పించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్, డీఎల్‌పీవో వీరభద్రయ్య, తహశీల్దార్ రాథోడ్‌ప్రష్లద్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గిర్ధావర్ జగన్,త అధికారులు పాల్గొన్నారు.

ధర్మారావుపేట ఊర చెరువును పరిశీలించిన కలెక్టర్ ఎమ్మెల్యే



చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం నిండి మత్తడి.. పరవళ్ళు..

నవతెలంగాణ-గణపురం

రూ. కోటి 70 లక్షలతో చేపట్టిన మరమ్మత్తు పనులను పూర్తి చేయడం గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో మండలంలోని ధర్మారావుపేట ఊర చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం నిండి మత్తడి పరవళ్ళు తొక్కుతుండటంతో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో 440 ఎకరాల భూమి, అనధికారికంగా 60 ఎకరాల భూములు సాగు కానున్నాయని, రైతులందరు సమద్ధిగా నీరు వాడుకొని అధిక దిగుబడులు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ మంగీలాల్ ఐబి సిఈ విజయభాస్కర్, ఎస్ఈ మోహన్ రావు, ఈఈ వెంకటేశ్వర్లు, డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్, డీఆర్ డిఏ పీడీ నరేష్, తహశీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, ఆర్ఐ లు దేవేందర్, రహ్మద్ పాషా, ఏఈ సమ్మారావు, పంచాయతీ కార్యదర్శులు షఫీ, పుప్పాల శ్రీకాంత్, శరత్ చంద్ర, రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటే మియా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి సుధాకర్ రెడ్డి, నాయకులు సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్, నాయకులు ఆకుల రవీందర్, బేతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ, కేటీపీపీ భూముల సరిహద్దులు ఏర్పాటు, తాడిచర్ల ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుండి ఘనపురం మండలంలోని చెల్పూరు నుండి కేటీపీపీ కి 17 కిలోమీటర్లకు 133 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉండగా సుమారు 14 కిలోమీటర్లు భూసేకరణ జరిగిందని భూ నిర్వాసితులకు పరిహారం అందించామని, మిగిలిన 3.5 కిలోమీటర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సి పల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరపాలని తెలిపారు. కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నుండి కేటీపీపీ వరకు ఏర్పాటు చేయబోయే మరొక కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమి ఆక్రమణ కాకుండా సర్వే నిర్వహించి భూములకు సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెన్స్ అసైండ్ భూములకు ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కేటీపీపీ నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద తాడిచర్ల భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు బదులుగా పరిహారం అందించడానికి చర్యలు చేపట్టాలని, కాపురం గ్రామం వద్ద అబాది- భూమి 6.31 ఎకరాలు కోసం అవార్డు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, కేటీపీపీ సివీల్ ఇంజనీర్ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



వాతావరణ శాఖ సూచన మేరకు మంగళవారం వరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, నదులు, వాగులు, చెరువులు, వరదలకు ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలు అవసరమైతే తప్ప వర్షపు రోజులలో ప్రయాణం చేయొద్దని, ఇళ్ల నుండి బయటకు రావొద్దని, పశువులను ఆరుబయట మేతకు వదలొద్దని ఆయన సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎస్ డిఆర్ఎఫ్ టీం పంపించాలని ప్రభుత్వానికి లేఖ పంపినట్లు కలెక్టర్ తెలిపారు.

బ్రాహ్మణపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం ఎన్నిక

గామ అధ్యక్షుడిగా సుంకరి శ్రీనివాస్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామా మున్నూరు కాపు గ్రామా అధ్యక్షుడిగా సుంకరి శ్రీని వాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా పిడుగు సమ్మయ్య, తాటికొండ శ్రీని వాస్, తాటికొండ రాజులు, దిండిగల నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపుల సమస్యలపై దష్టి సాధించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. మున్నూరు కాపులకు ప్రభుత్వం తరఫున వచ్చే అభివద్ధి పథకాలను వారికి చేరే విధంగా కషి చేస్తాన న్నారు. అధ్యక్షుడిగా అవకాశం కల్పి ంచిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్




రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణికి సంబంధించిన మిగిలిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, వేగవంతం చేసి, త్వరగా పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన ఇన్వెంటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ కు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని శాఖల కార్యాలయాల్లో పరిశుభ్రతా చర్యలు పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీలు, పాఠశాలలు, వసతిగృహాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులు సరైన విధంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి సంబంధిత బ్యాంకులను అధికారులు సందర్శించి, రైతుల రుణాలు, వారి ఖాతాల్లోకి డబ్బులు జమ, వంటి వాటిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం అంగన్‌వాడీల తనిఖీ, ప్రతి గురువారం పాఠశాలల పరిశీ లన సరైనవిధంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను కూడా పర్యవేక్షించాలని సూచించారు.

ప్రజాపాలన దరఖాస్తుల్లో ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఎడిట్ ఆప్షన్‌ద్వారా తమ వివరాలను లబ్ధిదారులు సరి దిద్దుకోవాలని అందుకోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేసి, అందుబాటులోకి తీసుకొచ్చామని, లబ్ధిదారులు ఈ సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



రాష్ట్ర ఓబిసి పిలుపు మేరకు భాగంగా ఓబిసి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బీసీ డిక్లరేషన్ అమలుచేయాలని డి మాండ్ చేస్తూ బిజెపి నేతలు, ఓబీసీ నాయకులతో తహశీల్దార్ వినయలతకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌదరిపల్లి సతీష్, నాగరాజు, కెమీడీ, తాటిపాముల మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, నర్సింగ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కల్ని నాటాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పర్యావరణ పరిరక్షణకు మొక్కల్ని నాటాలని జనసేన నియోజక వర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో జన్మదిన వేడుకల సందర్భంగా స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిగాల పవన్, మహ్మద్ రజాక్, కాశీం, ఆకారపు మధుకర్, సాయి, బన్నీ, ప్రశాంత్, సన్నీ, ప్రమోద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

24 నుండి బీఎన్ఎస్ మహాసభలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఈనెల 24 నుండి వరంగల్ జిల్లా కేంద్రంలో జరగనున్న భారత నాస్తిక సమాజం మహాసభలను ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సంఘం నాయకులు మాసంపల్లి నాగయ్య, గుమ్మడి రాజుల సాంబయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనానాటికి పెరిగిపోతున్న మూఢనమ్మకాలు మూఢ విశ్వాసాలను నిర్మూలించేందుకు శాస్త్రీయ దృక్పథంతో సమాజం ముందుకు వెళ్లాలన్నారు. ప్రజలను విజ్ఞానవంతులు చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మతాన్ని, మతోన్మాదాన్ని ప్రజలలో రుద్ది ప్రజల్లో అశాంతిని నెలకొల్పేందుకు యత్నిస్తున్నాయన్నారు. సమాజాన్ని మేల్కొల్పి శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు అశోక్, దీపక్ ,ప్రశాంత్, రవివర్మ, శ్రీధర్ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యానికి గురై మృతి చెందగా సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జిట్టబోయిన సోమన్న వీర్యానాయక్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా కూలీలకు స్వల్ప గాయాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని సముద్రాల గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. నేరెళ్ల రాజు పొలంలో వరి నాట్లు వేయడానికి కూలీలు, ట్రాక్టర్ లో వెళుతున్న క్రమంలో అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ క్రమంలో గాయాల పాలైన అదే గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మండల కేంద్రంలో ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ట్రాక్టర్ యజమాని కాకుండా మైనర్ బాలుడు ట్రాక్టర్ నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలో గుర్రాల రాజుకు చెందిన దుక్కిటెద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. గ్రామంలోని బాలాజీ టౌన్ షిప్ వెంచర్‌లో గల ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఎద్దు మేతమేసుకుంటూ వెళ్లి కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. ఎద్దు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ కు కంచ లేకపోవడం వల్లే ఈప్రమాదం జరిగిందని బాధితులు వాపోయాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నాడు.

కార్మికుల బదిలీలు నిలిపివేయాలి

నవతెలంగాణ-హనుమకొండ

అమాయక దళిత సఫాయి కార్మికులు, జవాన్లు అటెండర్లు, లైన్‌మెన్, చైన్‌మెన్ల బదిలీలను తక్షణమే నిలిపివేయాలని ఏఐటీయూసీ, టీఎంఆర్‌పీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, బొట్ల బిక్షపతి మాదిగ మాట్లాడుతూ జీడబ్ల్యుఎంసీలో అనాదిగా నగర వీధులను శుభ్రం చేసే కార్మికులను ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఇతర జిల్లాలకు బదిలీలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులలో సాధారణ బదిలీల పేరుమీద జోన్ల పేరా చేస్తున్న బదిలీలను వెంటనే ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకు లు ఏల్పుల ధర్మరాజు, బొట్ల రమేష్ మాదిగ, వై.మూర్తి, రాజు, ఎం.రఘు, జి కవిత, ఎస్‌కె.షమీం పాల్గొన్నారు.

రైతునేస్తం రైతులకు ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-సుబేదారి

రైతు నేస్తం రైతులకు ఎంతో ఉపయోగకరం అని హనుమకొండ ఏడీఏ కె.దామోదరరెడ్డి అన్నారు. మడికొండ, వేలేర్, హనుమకొండ, పలివేల్పుల, భీమారం, నారాయణగిరి, వంగపల్లి, ఐనవోలు, ఎల్కతుర్తిరైతు వేదిక లో మంగళవారం ఉదయం 10 గంటలనుంచి 11.30 వరకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. హైదరా బాద్ నుంచి టెలికాస్ట్ చేసే ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి.గోపి, సైంటిస్టులు డాక్టర్ ఎస్‌జీ.మాధవప్ప,రాంప్రసాద్, టి.కిరణ్ బాబు తదితర శాస్త్రవేత్తలు పాల్గొంటారు. ఈ వీడియోలు రై తులకు చాలా వరకు ఉపయోగ పడతాయన్నారు. రైతులు పంటలపై సందేహాలను శాస్త్రవేత్తలతో వీడియోకాల్లో నివృత్తి చేసుకోవచ్చునని ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులు హాజరు కావాలని ఏడీఏ కోరారు.

గూడూరు హైస్కూల్లో నిలిచిన నీటితో విద్యార్థుల ఇబ్బందులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడున్నారు. పాఠశాలలో పిల్లలు చదువుకొనుటకు మంచి భవన సముదాయం ఉన్నప్పటికీ వరండా మొత్తం నీటితో నిండిపోవడం వల్ల పిల్లలకు అసౌకర్యంగా ఉందని అంటున్నారు. పాఠశాల ఆవరణలో రెండుఫీట్లకు పైగా నీరు నిలువ ఉండడంతో గ్రామపంచాయతీ సిబ్బంది కొంతవరకు నీటిని బయటకు తీగలిగినారు. పాఠశాల ఆవరణలో నీరు నిలువ ఉండకుండా మొరము పోయించి పరిశుభ్రంగా గ్రౌండ్ ఉండేట్లు ఏర్పాట్లు చేయాలని పేరెంట్స్ కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలోవచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించి ఆయా శాఖల వారీగా విభజించి పరిష్కరించేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు.జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన బొట్ల కిష్టయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి తన 10గుంటల భూమి మీద పాసుపుస్తకాలు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన కమల, సిద్దమ్మ సుగుణ, పద్మ, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ భూమి మ్యుటేషన్, పాసు పుస్తకాల కోసం, బొత్తలబర్రె గ్రామం, తరిగొప్పుల మండలానికి చెందిన భూక్య శ్రీనివాస్, తమ తాత పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని సర్వే చేయించి, తన పేరు మీద పట్టా పాసు పుస్తకం మంజూరుకు జనగామ తహశీల్దార్‌కు అర్జీద్వారా కోరారు. చీటకోడూరు గ్రామం జనగామ మండలానికి చెందిన అనంతోజు శశిధర్, రెవెన్యూ శాఖకు సంబంధించిన తమ 24 గుంటల భూమిని పట్టా చేయుట గురించి వినతిపత్రం అందజేశారు.

బతుకమ్మ కుంటకు చెందిన కె.ఉమారాణి, మున్సిపా లిటీ 2వ వార్డులోని దుర్గ నగర్ పరిధిలో కరెంట్ పోల్స్ లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నందున రెండు కరెంట్ పోల్స్ వేయించి, వీధి దీపాలు వేయించాలని దరఖాస్తు చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (54) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన రికార్డులతో పాటు సమర్పించాలని, రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, అలాగే మిగిలిన ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, సక్సెషన్, మ్యుటేషన్‌కు చెందిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీఓ మొగులప్ప, డీఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డిబ్ల్యూఓ జయంతి, డీఏఓ వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు కార్మికుల వినతి

నవతెలంగాణ-జనగామ



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అంతకుముందు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, జిల్లా కోశాధికారి బసవ రామ చంద్రులతో కలిసి కార్మికులు కలెక్టరేట్ ఎదుట పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ వేతనాలు జూలై నెల వరకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా మేనెల వరకు పెండింగ్ బిల్లులకు బడ్జెట్ రిలీజ్ చేసినా గ్రామ పంచాయతి కార్మికుల ఖాతాల్లో పూర్తి డబ్బులు జమకాలేదన్నారు. జూన్, జూలై నెలల డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మల్టీపర్పస్ వర్కర్ వారికి మాత్రమే బడ్జెట్ రిలీజ్ చేసి అదనంగా గ్రామపంచాయతీలో పెట్టుకున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. వారికి కూడా వెంటనే బడ్జెట్ రిలీజ్ చేయాలని వారి పేర్లను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడు నెలలు గడిచినా జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని మండి పడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు.

కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలని, మల్టి పర్పస్ వర్కర్ విధానం రద్దు సమస్యలపై తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు మారినా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని, మంత్రి సీతక్కని ఐదుసార్లు కలిసి విన్నవించినా పరిష్కరిస్తామని హామీఇస్తున్నారని కానీ ఆచరణలో సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు. 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే కార్మికులు ఏమితిని బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికుల జీవితాలకు భద్రత లేదని, మల్టీపర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 30న అసెంబ్లీ నిర్బంధిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఎడవెల్లి వెంకటరెడ్డి, గనగాని ఉప్పలయ్య, చింత లావణ్య, కందుకూరి రమణ, చింత రేణుక, సిహెచ్.స్వరూపతోపాటు వివిధ మండలాల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు ఇబ్బందులు పెడితే సహించేది లేదు

- బ్యాంకుల్లో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలి
- రుణమాఫీ రైతుల జాబితా జీపీలో అతికించాలి
- జిల్లా అదనకు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

రుణమాఫీ పేరుతో బ్యాంకర్లు మొండి బకాయిలు రెన్యువల్ చేయాలంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ను సందర్శించి రుణమాఫీ రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రుణమాఫీ డబ్బులను రైతుబంధు ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించారు. రైతుల అనుమానాలను నివత్తి చేసేందుకు బ్యాంకుల్లో రైతులకు అందుబాటులో ఉండేవిధంగా హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల రుణమాఫీ వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలని సూచించారు. ప్రతిరైతు పంట రుణాల ఖాతాలను రెన్యువల్ చేయాలని సూచించారు. రుణమాఫీలో రైతులకు ఎలాంటి అనుమానాలు వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులను రైతులు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర పరుశురాంనాయక్, పాలకుర్తి మండల ఎంపిడిఓ రాములు, ఏఈవోలు ముత్తినేని వెంకటేష్, సంధ్య బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఈఈ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్




కరీంనగర్ నుండి జనగామకు బదిలీపై వచ్చిన పంచాయతీరాజ్‌శాఖ ఈఈ ఆర్.శ్రీనివాసరావు సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన పెలివెల్లి నరహరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరామ్ మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మృతుని కుటుంబసభ్యులను పరమర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటకూరి పాండుకృష్ణ, కాడబోయిన గణేష్,రెడ్డి రాజుల రమేష్ , ఇనుముల నాగరాజు, కష్ణ ,సజన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేయాలి : సీపీ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయాలు, సేవించడం ఉక్కుపాదంతో అణివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో అర్ద సంవత్సర నేరసమీక్షా సమావేశాన్ని సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్‌లో ఉన్న ప్రధానకేసుల దర్యాప్తు వాటిపురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికా రులకు పలు సూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులోవిషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసునమోదైన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తిచేయాలని, స్టేషన్ అధికారులు ప్రతిరోజు ఒక గంటపాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలన్నారు.

పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, అపహరణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నమోదైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకునేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్‌సెర్చ్, తనీఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీవిభాగంతో కలిసి పనిచేయాలని. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు ఎప్పటికప్పుడు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గోన్నారు.

గొర్ల కాపరుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-నయీంనగర్



గొర్ల కాపరుల సమస్యలు, గొర్ల పంపిణీపై అసెంబ్లీలో మాట్లాడాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రతినిధి బృందం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను వారి నివాసాల్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ 2017 జూన్ 20వ తేదీన గత ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, జిల్లాలో రెండోవిడతలో 2213 డిడిలు కట్టారని,1134 మందికి పంపించేశారు. మిగతా 1079 మందికి పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటి వరకు సుమారు 4లక్షల మంది గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ జరిగిందని, ఇంకా 3,37,816 మందికి గొల్ల కురుమలకు గొర్రెలు రావాల్సి ఉందని మొత్తం స్కీం మీద సమగ్ర విచారణ చేపట్టి. బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఒక్కొక్కరు రూ.43,750/- ల చొప్పున డిడిలు తీసి రెండేండ్లుగా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో 3 నెలల్లో అందరికీ గొర్రెలిస్తామని వాగ్దానం చేసింది. కానీ ఇప్పటికీ అతీగతీ లేదు. గతంలో వలె అవినీతి అక్రమాలకు తావులేకుండా యూనిట్ మొత్తం నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని, డిడిలు వాపస్ తీసుకోమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. వెంటనే వాపస్ ప్రక్రియ నిలిపివేయాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పూర్ రమేష్, వత్తి సంఘాల నాయకులు కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ ఎమ్మెల్యే నాయినికి ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-నయీంనగర్



పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని టీఎస్ ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి తండ రమేశ్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని హనుమకొండలోని ఆయన క్యాంపుఆఫీసులో, వరంగల్, హనుమకొండ జిల్లాల గ్రీవెన్స్‌లలో సోమవారం కలిసి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాట్లాడుతూ 2023లో తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు రాష్ట్రస్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంలో హన్మకొండ ఏకశిల పార్క్ ధర్నా చౌక్‌లో జరిగిన హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని టిపిసిసి అధ్యక్ష హోదాలో 13 సెప్టెంబర్ 2023న సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలరోజుల్లో మీ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీని ఇచ్చిన విషయాన్నిగుర్తు చేయ డంతోపాటు, దీక్ష శిబిరాన్ని సందర్శించినప్పుడు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ప్రస్తుత ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కే ఆర్ నాగరాజు తో పాటు తమరు ఉన్నారని గుర్తు చేస్తూ తమ ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని విన్నవించామని రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరిగేవిధంగా, చర్యలు తీసుకునే విధంగా రిప్రసెంట్ చేయాలని,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరామన్నారు. అందుకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్రశిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచెర్ల శ్రీనివాసు, రాజు, వరంగల్ జిల్లా కార్యదర్శి తండ రమేశ్, స్వాతీ, డీపీవో స్టాఫ్ రఘు, శ్యాం, ఉద్యోగులు షఫి, రాంప్రసాద్, ప్రవీణ్, సుమలత, స్వాతి, రేణుక, మున్ని, మంజుల, సుధ, సంపత్, యాదగిరి, ఆనందం పాల్గొన్నారు.

ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



సోమవారం వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి ,హేమంత్ ప్రజాపతి తెలంగాణ రాష్ట్ర బారినీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఢిల్లీ లోని వారి నివాసంలో కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని పలు అభివృద్ధి అంశాలపై సూచనలు అందిస్తూ కూలంకుషంగా చర్చించారు. అదేవిధంగా వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవ అంశాల గురుంచి వివరించి భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గూర్చి చర్చించడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో శ్రీశైలం ప్రజాపతి, విక్రమ్ శంకర్ లు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం జులై 23, 2024 www.navatelangana.com



రైతును రాజు చేయడమే ప్రభుత్వ సంకల్పం : ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-గార్ల

ఆయకట్టు క్రింద ఉన్న ప్రతి చివరి భూమి వరకు సాగునీటిని అందించి రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మండలంలోని పుల్లూరు, పోచారం, పినిరెడ్డిగూడెం గ్రామంలో కొండలమ్మ చెరువు, ముల్కనూరులోని కట్టు కాలువ మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే లక్ష రూపాయల రుణాల మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని చెప్పారు. రైతు, కూలీలకు అండగా ఉంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. చెరువులు నిండక ముందే మరమ్మతు పనులు త్వరతగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక సొసైటీ కార్యాలయంలో పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్య బుజ్జికి సీఎం రిలీఫ్ కింద మంజూరైన రూ.19500 చెక్కును అందజేశారు. అనంతరం రూ.2లక్షల రైతు రుణమాఫీని హర్షిస్తూ ముల్కనూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ వెంకట్‌లాల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బట్టు నాగరాజు, మాజీ జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ బాయి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, అయా గ్రామాల మాజీ ఎంపిటీసీలు బి మంజుల, మన్నెపల్లి సుగుణ దేవి, ధనియాకుల రాజకుమారి, మాళోత్ వెంకట్ లాల్, ఇరిగేషన్ ఏఈ వంశీకష్ణ, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుంచి రజాల్‌పేట వరకు వెళ్లే పత్తిపాక రహదారి అసంపూర్తిగా అధ్వాన్నంగా ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. నాలుగేండ్లుగా కొనసాగుతున్న రోడ్డువిస్తరణ పనులు గత పాలకులు ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం పూర్తి కాలేదన్నారు. రోడ్డుకు ఇరువైపులా గోతులు తవ్వి వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 66 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సి ఉండగా పాలకుల స్వార్థం వల్ల నిలిచిపోయాయన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయించి డివైడర్ నిర్మించాలని సెంట్రల్ లైటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, అలువాల ఆనంద్, పులిపాక నాగరాజు, సీపీఐ(ఎం) స్థానికశాఖ కార్యదర్శి ఫుల్ బుజ్జి వెంకన్న, లాలయ్య, ఎర్ర శ్రీను, పల్లపు రాము, నాతరి పరమేష్, వసంత, భువనేశ్వరి, నర్సింహారావు, పరమేష్ పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీ, మర్రిగూడెం, తదితర ప్రాంతాల్లో బురద రోడ్లను సీపీఐ(ఎం) నాయకులు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... ఎస్సీ కాలనీలో సవార్ లచ్చమ్మ బజార్‌లో రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. గతంలో ఇదే బజారుకు సీసీ రోడ్డు వచ్చినప్పటికీ చివరిదాకా పోయలేదని, 15 సంవత్సరాలు దాటిందని, మిగిలిన మట్టి రోడ్లు వరద తాకిడికి దెబ్బతిన్నాయని తెలిపారు. మర్రిగూడెం బీసీకాలనీలో వాటర్ ట్యాంక్ బజార్, కామెండ్ల వెంకన్న బజార్‌కు సరైన రోడ్లు లేవని అన్నారు. గ్రామ మొత్తంలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలన్నారు. సీసీ రోడ్డు లేక అంగన్‌వాడీ పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై గతంలో అధికారుల దష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎట్టి రోడ్లకు తాత్కాలిక పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) బృందం సభ్యులు జిన్నా మాధవి, కొండ ఉప్పలయ్య కామీడ్ల వెంకన్న, ఎర్ర వెంకన్న, జినక సైదులు, నందిపాటి ఉప్పలమ్మ జినక సుజాత పాల్గొన్నారు.

డీఈవో రామారావును సస్పెండ్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యాశాఖ నిబంధనలు తుంగలో తొక్కి ప్రభుత్వ ఉపాధ్యాయులను డీఈఓ కార్యాలయంలో సిబ్బందిగా ఉపయోగిస్తున్న మహబూబాద్ డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయున్ని విద్యాశాఖ కార్యాలయంలో క్లర్క్‌గా ఉపయోగిస్తున్నాడని, ఇది విద్యాశాఖ చట్ట విరుద్ధమని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం విద్యా బోధన మాత్రమే చేయాలని నిబంధన ఉందని తెలిపారు. కానీ డీఈఓ రామారావు తుంగలో తొక్కి అక్రమంగా ఉపాధ్యాయుని డిప్టేషన్ మీద తీసుకొచ్చి ఆఫీస్ సిబ్బందిగా ఉపయోగిస్తున్నాడని అన్నారు. జిల్లాలో ప్రయివేట్ స్కూల్స్ నిబంధనలు పాటించకున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి డీఈఓను సస్పెండ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాష్, గంధసిరి జ్యోతి బసు, బానోసింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేని

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి పాఠశాల విద్యార్థులకు ఉత్తమ బోధన అందించిన ప్రధానోపాధ్యాయురాలు స్వాతి సేవలు మరువలేనివని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. వెంకటాపురం గ్రామంలో సుధీర్ఘ కాలం పాటు పనిచేసిన ప్రధానోపాధ్యాయురాలుకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లింగన్న మాట్లాడుతూ... 13 ఏళ్లుగా సేవలందించి తిరునగరి స్వాతి బదిలీపై వెళ్లడం బాధాకరమని అన్నారు. అనంతరం ఆమెను జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాధవి, మాజీ సర్పంచ్ వెంకన్న, ఉపాధ్యాయురాలు హారిక, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఫొటో గ్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూడూరు మండల గూడూరు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ... మన తెలుగు రాష్ట్రాల ఫోటోగ్రాఫర్ల పండుగ ఫొటో టెక్, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో-2024 కార్యక్రమం 26, 27, 28న ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరగనుందని అన్నారు. అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్, కోశాధికారి, ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బాలచందర్‌శర్మ బోడ లాల్‌సింగ్, గోపగాని సురేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ఆశా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆశా వర్కర్లకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశాలకు ప్రకటించిన అంశాలను వెంటనే నేరవేర్చాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆశాలు రాష్ట్రంలో దాదాపు 30వేల మంది 19 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతంలో గర్భిణస్త్రీలు, బాలింతలకు, పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ఆశాలకు పరీక్షలు పెట్టే విధానాన్ని విరమించుకోవాలని, పారితోషికాలు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. ఫిక్సడ్



వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023లో ఆశాల 15 రోజుల సమ్మె 2024 లో కమీషనర్ అంగీకరించిన హామీలో ఐపిఎస్ ఆఫీసర్లతో కమిటీ ఏర్పాటు చేసి ఆశాల డిమాండ్లపై చర్చించి నివేదికను ప్రభుత్వానికి పంపంటం, కరోనా రిస్క్ అలవెన్సులు, ప్రమాద బీమా రూ.50 లక్షలు, మట్టి ఖర్చులు రూ.50 వేలు, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ... ఈనెల 24నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు అమలు చేసే విధంగా, ఇతర సమస్యలు పరిష్కారం దిశగా చర్చించాలని కోరారు. లేదంటే ఈ నెల 30న చలో హైదరాబాద్‌కు తరిలి వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పోతుగంటి మల్లయ్య, దుండి వీరన్న, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశా యూనియన్ జిల్లా నాయకులు ఉపేంద్ర, ఆసియా, సుజిత, కాళేశ్వరి, రమణ, ఉమాదేవి, రామ, శకుంతల, జయసుధ, కవిత, సవిత, శ్రీలత, జ్యోతి, షమీన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాకవి 'దాశరథి' జయంతి

నవతెలంగాణ- చిన్నగూడూరు

మహాకవి, సాహితీ మూర్తి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, డాక్టర్ దాశరధి కష్ణమాచార్యుల జయంతి వేడుకలు చిన్న గూడూరు గ్రామంలో దాశరధి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దాశరధి కష్ణమాచార్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తన కవితల ద్వారా, రచనల ద్వారా హింసకు గురవుతున్న నాటి తెలంగాణ విముక్తి కొరకు, పదునైన భావజాలాన్ని జోడించి తన కలాన్ని ఆయుధంగా మలిచి పోరాటం చేసిన ధీరుడు అని ఆయన సేవలు కొనియాడారు. దాశరధి ఆశయ సాధన కోసం రాజకీయాలకతీతంగా కలసి పనిచేద్దామని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు పాల్గొని మాట్లాడారు. మహాకవి పుట్టిన నేల చిన్న గూడూరు గ్రామం చరిత్రలో నిలిచి పోయి ఉంటుందని అన్నారు. నాడు తెలంగాణ విముక్తి కోసం పోరాడిన మహా వ్యక్తి దాశరధి అని అన్నారు. అనంతరం ప్రముఖ కవి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రసంగించారు. తొలి దశ తెలంగాణ సాయుధ పోరాటంలో, కేవలం కలాన్నే కాకుండా, భౌతికంగా ఉద్యమంలో పాల్గొన్న పోరాటయోధుడిగా గుర్తింపు పొందాడని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, గ్రామస్తులు రావుల రాంరెడ్డి, రావుల ప్రమోద్ రెడ్డి, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, నాయకులు వల్లూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, బత్తెం రమేష్, కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, దొంగరి నర్సయ్య, బోయిని యాకన్న ముదిరాజ్, చిత్తారి సోమన్న, దాసరి రాజు, బిక్షపతి సాయికిమూర్తులు,



తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు దాశరధి పేరు పెట్టాలి

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో దాశరధి కష్ణమాచార్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈవేడుకల్లో శంతన్ రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దాశరధి చేసిన సేవలను కొనియడారు. మహోన్నతమైన వ్యక్తి దాశరధి మహబూబాబాద్ జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. గుంజే హన్మంతు, హరిప్రసాద్, రఘు, వీరన్న ఉపేందర్, సురేంద్రనాధ్, కపిలయ్య, శ్యామ్, గంగాధరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని నినదించిన విప్లవస్ఫూర్తి ఉద్యమ స్ఫూర్తి దాశరది కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అయోధ్యపురం ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, పవన్, వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొని దాశరధి సేవలు వివరించారు. ఉపాధ్యాయులు షాహిద్ అలీ, చంద్రమౌళి, లక్ష పతి, నవీన్, రమేష్, జగదీశ్వర్, జ్యోతి రాణి, శ్రీనివాస్, చిరంజీవి రెడ్డి, రాణి, రమాదేవి, పిడి బిక్షపతి, పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో..

గార్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దాశరథి కష్ణమాచార్యులు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి కష్ణమాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రూపన గోవిందరావు పాల్గొని దాశరథి సేవలను కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, అధ్యాప కులు రఘు బాబు,ఆనందకుమార్,బి. జోగ్యా, వి రవీందర్, సత్యనారాయణ, సోమన్న, నాగేశ్వరరావు, రాంబాబు, శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కే సముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చిర్ర యాకాంతం గౌడ్ దాశరధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రజావాణి ధరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, సంబంధిత అధికారులతో గ్రీవెన్స్ నిర్వహించారు. తొర్రూరు డివిజన్ పరిధి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజా వినతులు స్వీకరించారు. సంబధిత శాఖల అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ సమస్యలకు సంబంధించిన మొత్తం 50 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమంలో వచ్చాయని, పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. తొర్రూర్ పురపాలక సంఘం పరిధిలో అంతర్గత పనులు, శానిటేషన్, బిల్డింగ్ పర్మిషన్, పన్నుల వసూలు, పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతివారం మున్సిపల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ నిత్యం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలని అన్నారు. రైతు రుణమాఫీ పథకం అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం తొర్రూరు ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు. ఓపీ పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీలను స్వయంగా పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం తనిఖీ చేసి లబ్ధిదారులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన పథకాల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ నరసింహారావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎడీఏ శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం డేవిడ్ అన్నారు. సోమవారం స్థానిక ఐడీఓసీలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా ధరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూశాఖ నుంచి 55, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ-11, జిల్లా పంచాయతీ శాఖ-2, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ-2, ఇతర శాఖలకు సంబంధించినవి మొత్తం 84 ధరఖాస్తులు రాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇన్‌చార్జి జెడ్పీ సీఈఓ నర్మద, డీపీఓ హరిప్రసాద్, సీపీఓ సుబ్బారావు, సర్వేల్యాండ్స్ అధికారి(ఏడీ) నరసింహమూర్తి, ఇతర శాఖల జిల్లా, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ

నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు, రికార్డుల నిర్వహణ, అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చైతన్య, ఉన్నారు.

కేజీబీవీ పాఠశాలను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధి చిన్నవంగర కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీడీవో వేణుమాధవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలతోపాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంను ఆకస్మిక తనిఖీ : సీడీపీఓ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-మద్ది విజయ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిరమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని అంగడి సెంటర్-3లో సూపర్ వైజర్ నాగమణితో కలసి సోమవారం రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన ఆహారం పంపిణీపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందుతుదని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మల్లీశ్వరి సెంటర్ టీచర్ మద్ది విజయ పాల్గొన్నారు.

దొరవారి తిమ్మాపురంలో కూలిన ఇండ్లు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మట్టివాడ గ్రామపంచాయతీ పరిధి దొరవారి తిమ్మాపురం ఆదివాసి గూడెంకు చెందిన పేనక ప్రశాంతి ఇల్లు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో తడిసి ఆదివారం కూలిపోయింది. ఎలాం టి ప్రాణ నష్టం జరగలేదు. అయోధ్య పురం పోనుగోడు గ్రామాల మధ్య కురిసిన వర్షాలతో పెద్ద చెట్టు విరుగుపడింది. దీంతో వచ్చి పోయే వాహన దారులు ఇబ్బందులకు గురయ్యారు.

ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -ఇనుగుర్తి



మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి, మధ్యాహ్నం భోజనం అమలుపై ఆరా తీశారు. టాయిలెట్స్ తాగునీరు వసతులు, పాఠశాల విద్యార్థులు హాజరు పట్టిక, హాజరు శాతాన్ని ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయని ఉపాధ్యాయురాలు రూపారాణి ఎమ్మెల్యేకు వివరించారు. వాటిని పరిశీలించి డీఈ వరుణ్‌కు చరవాణి ద్వారా ఎఫ్‌డీఎఫ్ నిధులు రూ.7 లక్షలు కేటాయించి రెండు నెలలలో పనులను పూర్తిచేయాలని సూచించారు. అనంతరం ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరా మర్శించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మెరుగైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యా ర్థులను సన్మానించి బహుమతులు ఇస్తామన్నారు. అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ ను తిరిగి పాఠశాలకు పంపించాలని విద్యార్థులు కోరారు. మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, బైరు అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, తమ్మడపల్లి కుమార్, మామిడి జనార్ధన్, ఒర్రే కవిత, తుమ్మనపల్లి సతీష్, కుంచాల రమేష్, రామన్న రెడ్డి,మీటు నాయక్, రాంజీ, సలీం, అజయ్, చరణ్, మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల పరిధిలో విలేజ్ కేసముద్రం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ కాబడిన రైతులకు రుణ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని పాల్గొని రైతులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రాథమిక సహకార సంఘం డీసీసీ బ్యాంక్ వారు రైతులకు రుణమాఫీ అయిన ప్రతి రైతుకు రుణం వెంటనే చెల్లించాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు దస్రు నాయక్, బండారు దయాకర్,బీరం గోపాల్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కేసముద్రం మండలానికి చెందిన లబ్ది దారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ అందజేశారు. మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బేరువాడ మాజీ సర్పంచ్ సాంబయ్య మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, థౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మెప్పు కోసమేనా.. సమస్యలు పట్టవా ?

- కలెక్టర్ వస్తున్నాడని అప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సిన చెత్తను ప్రధాన రహదారుల పక్కనే డంపు చేస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాలన్నీ చెత్తకుప్పలుగా మారాయి. తొర్రూరు మహబూబాబాద్ రోడ్డు, హరిపిరాల రోడ్డు, అన్నారం రోడ్డు, చిన్నబంగారం వెళ్లే ప్రధాన రహదారుల పక్కన చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ఇదిలా ఉండగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తొర్రూరు పర్యటన చేయనున్నారని తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది హడావుడిగా ప్రధాన రహదారి పక్కన ఉన్న చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. ఇది చూసిన స్థానికులు జిల్లా కలెక్టర్ వస్తున్నారంటే తప్ప చెత్తను తొలగించరా అని మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు. చెత్తను తొలగించాలని గతంలో ఎన్నిసార్లు అధికారుల దష్టికి తీసుకుపోయిన పెడచెవిన పెట్టిన అధికారులు కలెక్టర్ రాకతో చెత్తను తొలగించడం గమనార్హం. తొర్రూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపకపోవడంతో డంపింగ్ యార్డ్‌కు చేరాల్సిన చెత్త ప్రైవేట్ స్థలాల్లో, ప్రధాన రహదారుల పక్కన పేరుకుపోతుంది. గతంలో తొర్రూరు శివారు హచ్ తండా పక్కన డంపింగ్ యార్డ్ ఉండడం, చెత్తాచెదారం తో పాటు కుళ్ళిన వ్యర్థాలు చనిపోయిన జంతువుల కళేబరాలు కూడా ఈ చెత్తతో డంపు చేయడంతో దుర్గంధ వాసన వస్తుందని తండావాసులు మున్సిపల్ వాహనాలను అడ్డుకున్నారు. అప్పటికప్పుడు అధికారులు స్పందించి 20 లక్షల రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తొర్రూరు మున్సిపల్ ప్రజలకు చెత్త బాధ నుండి విముక్తి కలిగించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

నవతెలంగాణ-నెక్కొండ

మొట్టమొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024లో నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్ ఖాన్ తెలిపారు. హైదరాబాదులో ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024లో నెక్కొండ ఉన్నత పాఠశాలలో 9వ,8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు కాయితోజు సోనాలిక, బల్ల ఐశ్వర్య అండర్ 13 సంవత్సరాల కేటగిరీలో ఎల్లో బెల్ట్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఇంచార్జి హెచ్ఎం ఇక్బాల్ ఖాన్, ఉపాధ్యాయ బందం అభినందించారు.

బోధనా పద్ధతులు, సామగ్రిపై మేళా

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం బోధనా పద్ధతులు, సామగ్రి (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్)పై సోమవారం నుండి ఈ నెల 30వరకు పలు అంశాలపై మేళా నిర్వహించనున్నట్లు జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, లలిత, రామస్వామి, నరేందర్, కిషన్, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం ఎంపీవోగా సునీల్

నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం ఎంపీవోగా అంబటి సునీల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీఓగా పని చేసిన పసరగొండ రవి సాధారణ బదిలీలో భాగంగా నల్లబెల్లి ఎంపీఓగా బదిలీ కావడంతో ఆ స్థానంలో సునీల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సునీల్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, గత ఎంపీఓ పసరగొండ రవి, పంచాయతీ కార్యదర్శులు అబేదబేగం, రజిత, అనిత, హైమ, సుప్రజ, స్రవంతి, బత్తిని ఉష, రాంబాబు, యుగేందర్, వరుణ్ , సుధాకర్, చేరాలు, బాలుతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ గుణ శ్రీ పాల్గొన్నారు.

లైన్‌మెన్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన లైన్‌మెన్ (వాటర్‌మెన్) జన్ను పటేల్ (40) కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలిచారు. పైడిపల్లిలోని జన్ను పటేల్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ డీఈ సారంగం మాట్లాడుతూ జన్ను పటేల్ మతి బాధాకరమని, ఆయన కుటుంబానికితాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కష్ణమూర్తి వర్క్ ఇనిస్పెక్టర్లు శ్రావణ్, ప్రవీణ్, అర్జున్ సిబ్బంది కట్టయ్య, సాంబయ్య, రవి, అశోక్, బిక్షపతి, జకారియా, యాదగిరి, రాజు, నరేష్, పల్లవి, మురళి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఆడిటర్ రాజుకు 'అరూరి' పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన కొయ్యాడ రాజు (ఆడిటర్ సీఏ) తండ్రి రామస్వామి అనారోగ్యంతో మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా సోమవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి రామస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతరం రాజుకు, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు.

విద్యుత్ వైర్ చోరీ

నవతెలంగాణ-ఖానాపురం

ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే బోరు మోటారు వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన మండలంలోని దబ్బీర్‌పేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు అందించిన ప్రకారం... ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బోరు మోటార్‌కు సంబంధించి విద్యుత్ వైర్లు దొంగిలించినట్లు పేర్కొన్నారు. దొంగలించిన వైర్ విలువ సుమారు రూ.2వేలు ఉంటుందని తెలిపారు. గ్రామపంచాయతీకి సంబంధించినవే కాకుండా సాధారణ రైతుల బోరు మోటర్ల వైర్లు కూడా దొంగతనానికి గురైనట్లు పేర్కొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్‌తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ సోమవారం మైక్‌సెట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు మైక్‌సెట్‌ను బహూకరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, రిటైర్డు ఉపాధ్యాయుడు అక్కల రమేష్, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, విద్యార్థులు స్థానిక యువకులు మాలోత్ సర్దార్, దారావత్ సంతోష్, జాటోత్ భద్రునాయక్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి ముత్తమ్మ ఇటీవల మతి చెందగా సోమవారం దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బైరపాక జయాకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మ నరసయ్య, జిల్లా నాయకులు మంద రవీందర్, వివిధ సంఘ నాయకులు నందిపాక భాస్కర్, బిర్రు కుమారస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పూర్తిస్థాయి వైద్యులు, సిబ్బందని ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం), ఐద్వా వినతి

నవతెలంగాణ-గార్ల

స్థానిక 30 పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని యుద్ధ ప్రతిపాతిపదికన ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. సోమవారం సీపీఐ(ఎం), ఐద్వా ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. అభివద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ధర్నా నిర్వహిస్తున్నారనే సమాచారం తెలుసుకుని అక్కడకు చేరుకుని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో ఫోన్ లో మాట్లాడారు. స్థానిక సీహెచ్‌సీ హాస్పిటల్‌లో ఒక్కరే వైద్యులు ఉన్నారని, తక్షణమే వైద్యులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో ఇక్కడ పని చేసిన వైద్యులు ఇటీవల జరిగిన బదిలీల్లో పూర్తిగా వెళ్లిపోయారని, కేవలం ఒక్కరు మాత్రమే వైద్యులు, కొద్ది మంది మాత్రమే సిబ్బంది ఉన్నారన్నారు. ఏజెన్సీ మండలం కావడంతో అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయంలో వైద్యులు లేకపోవడంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులతో మాట్లాడి స్థానిక హాస్పిటల్ లో వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యురాలు కందునూరి కవితా, మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, భాగం లోకేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, అంబటి వీరాస్వామి, టి.రమా, మౌనిక, కై.బాబు, జి.వీరభద్రం, మల్లయ్య, కె.మహేశ్వరావు, మౌలానా, వి మోహన్, కె సుజాత, పద్మకమల, సర్వర్, టి నవీన్, కోటయ్య ఉన్నారు.

ఖాతాదారులకు కెనరా బ్యాంకు మెరుగైన సేవలు

కెనరా బ్యాంక్ సర్కిల్ డిజిఎం రాకేష్ రోషన్ వర్మ

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలోని కెనరా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ ముందు వరుసలో నిలుస్తున్నదని కెనరా బ్యాంకు సర్కిల్ డీజీఎం రాకేష్ రోషవర్మ అన్నారు. సోమవారం ములుగు పట్టణంలోని రామాలయం వీధిలో ఖాతాదారుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ దేవగిరిపట్నం (ములుగు) బ్రాంచ్ నూతన ప్రాంగణాన్ని కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ డీజీఎం రాకేష్ రోషన్ వర్మ, రీజనల్ హెడ్ ఎస్కే మాధవి, ఆర్వోడియం మైలారప్ప, ఎల్డిఎం టీ రాజ్‌కుమార్‌లు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ దివాకర టీఎస్ ఆశీస్సులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ముడికె సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



కరకట్టకు జియో ట్యూబ్స్‌తో కొత్త ప్రయోగం

వెదురుకర్రలతో అడ్డుకట్ట

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

కరకట్టను పటిష్టం చేయడానికి వెదురు కర్రలను ఉపయోగించి జియో ట్యూబ్స్ తో అధికారులు నూతనంగా ప్రయోగం చేస్తున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎక్కెల నుండి మొదలుకొని రామన్నగూడెం వరకు 14.4 కిలోమీటర్ల నిడువు పొడువైన కరకట్టను 1995లో నిర్మించారు. అప్పటినుండి పలు దఫాలుగా వచ్చిన గోదావరి వరదలకు కరకట్ట కోతకు గురవుతూ వస్తుంది. ఈ ఏడాది రామన్నగూడెం పుష్కరఘాట్ నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కరకట్ట ఒడ్డు కోతకు గురవుతుంది. ఈ కోతలను నివారించేందుకు అస్సాంలోని బ్రహ్మపుత్ర నది కరకట్టకు ఉపయోగించిన పరిజ్ఞానాన్ని అధికారులు ఇక్కడ ఉపయోగిస్తున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో జియోట్యూబ్స్‌ను అమర్చి నీటిని మళ్లించి కరకట్ట ఒడ్డు ఒర్లిపోకుండా చర్యలు చేపట్టాలని అంచనాతో ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ప్రస్తుతం గోదావరి వరద ఇంకా పెరిగే అవకాశం ఉండడంతో కరకట్టను కాపాడేందుకు వెదురు బొంగులను మిషన్ ద్వారా కరకట్ట కోతకు గురైన ప్రాంతంలో నీటిలో డ్రిల్ చేస్తూ వెదురు కర్రలను పాతిపెడుతున్నారు. ఇలా కోతకు గురైన ప్రాంతంలో గోదావరి వరద వచ్చే ఎత్తు వరకు సుమారు 8మీటర్ల వరకు ఈ కర్రలను పాతారు. తర్వాత ఇసుక బస్తాలను అమర్చుతారు. వరద వచ్చి ఈ కర్రలకు తాకి వెనక్కువెళ్లేందుకు ఇవి ఉపయోగపడుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నైపుణ్యం గల



కూలీలు పడవ ద్వారా కోతకు గురైన ప్రాంతానికి వెళ్లి పనులు చేస్తున్నారు. నాలుగు రోజుల పాటు ఈ పనులు కొనసాగుతాయని అనంతరం అక్కడ కోతకు గురికాకుండా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

రామన్నగూడానికి పొంచి ఉన్న వరద ముప్పు

రామన్నగూడెం గ్రామానికి కూతవేటు దూరంలో ఈ కరకట్ట కోతకు గురై ఎప్పుడు తెగుతుందో తెలియని పరిస్థితి ఉంది. దీంతో ఆ గ్రామంలోని రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వరద ఎక్కువైతే కరకట్టకు గండిపడితే గ్రామ పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇరిగేషన్, ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలను మరింత ముమ్మరంగా చేపట్టారు. వరద నీరు ఎప్పటికప్పుడు దిగువకు వెళ్తుండడంతో ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు చెప్పుకొస్తున్నారు.

అడవిలో చిక్కుకున్న భద్రతా బలగాలు

హెలిక్యాప్టర్‌తో భద్రతా బలగాల తరలింపు

నవతెలంగాణ-వాజేడు

అడవిలో కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలు గత రెండు రోజులుగా అడవిలోనే చిక్కుకున్నారు. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లోని ఎలిమిడి ప్రాంతంలో గత ఐదు రోజుల క్రితం తెలంగాణ గ్రేహౌండ్స్, సివిల్ పోలీసు బలగాలు ఎన్‌కౌంటర్‌ను విజయవంతంగా ముగించి, అనంతరం తిరుగు ప్రయాణ సమయంలో ఆకాశం మేఘావతమై, ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అడవుల్లోని వాగులు పొంగిపోయాయి. వాగులు దాటలేక చేసేదేమీ లేక భద్రత బలగాలు గుట్టల్లో ఉన్న పెనుగోలు గ్రామం వద్ద గత రెండు రోజులుగా తలదాచుకున్నట్టు సమాచారం. ఎన్‌కౌంటర్ ముగిసి తిరుగు ప్రయాణమైన పోలీసు బలగాల నుండి ఎలాంటి సమాచారం అందకపోవడంతో అప్రమత్తమైన పోలీస్ ఉన్నతాధికారులు హెలికాప్టర్ సాయంతో ఏరియల్ సర్వే నిర్వహించి, అడవిలో చిక్కుకున్న పోలీసు బలగాలను గుర్తించారు. అనంతరం వారిని రెస్క్యూటీం సాయంతో



హెలికాప్టర్ ద్వారా వాజేడు మండల పరిధిలోని మండపాక వద్దకు తరలించారు. ఐదు రోజులుగా అడవిలోనే వర్షంలో ఉండడంతో సరైన ఆహార పదార్థాలు లేక, కాళ్లు వాపులెక్కి నడవలేని పరిస్థితిలో ఉండడంతో పులుసు సిబ్బంది వారిని ఎత్తుకుని అక్కడే ప్రత్యేక బస్సులో చికిత్స నుంచి మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా వైద్యశాలకు తరలించారు.

వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంత వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై యుద్ధం తప్పదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో సోమవారం జరుగుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులకు ఉన్న హక్కు చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్స్‌లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా అంటూ, దివ్యాంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ఆమెను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసి వికలాంగుల హక్కుల చట్టం 2016 92 సెక్షన్ ప్రకారం తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం వికలాంగుల పట్ల స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నీతిలో నిరసన తెలిపారు. తక్షణమే ఐఏఎస్ స్మితాసబర్వాల్, వికలాంగుల సమాజానికి బేషరత్తుగా



క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు జట్టబోయిన శ్రీనివాస్, రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన భూమిని రక్షించాలి

జిల్లా కలెక్టర్‌కు బాధిత రైతుల వినతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దళితులు తమ భూమిని రక్షించాలని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈ భూమిపై స్థానిక తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. 40ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 39, 184లోని సుమారు 30ఎకరాల ప్రభుత్వ పంచరాయి పూర్తి భూమిని తమ కేటాయించిందని, పట్టాలు కూడా ఇచ్చారని అన్నారు. అప్పటి నుంచి తామే సాగు చేసుకుంటున్నామని, ఇప్పటి వరకు ఎవరికీ అమ్మకం చేయలేదన్నారు. వాటికి ఎలాంటి సరిహద్దులు లేవన్నారు. ఈ భూమిని కొందరు వ్యక్తులు నకిలీ పట్టాలు సష్టించి అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని వారి నుండి మాకు రక్షణ కల్పించాలని స్థానిక తహసిల్దార్‌కు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూమిని ఎవరు అమ్మకుండా, ఎవరు కొనకుండా భూమిని రక్షించాలని కోరారు. అలాగే ఆవకుంటలోని



సర్వే నెంబర్ 589 మరియు ఊర చెరువులోని సర్వేనెంబర్ 69కూడా అన్యకాంతమైందని ఆరోపించారు. కార్యక్రమంలో దాసరి సారయ్య చిన్నపాక వెంకటయ్య, దాసరి రాములు, గిద్ద సారయ్య, యాసారపు సురేష్, దాసరి రాజు, రాపాక కిషన్. బుర్కి రవికుమార్, బుర్కి ఉప్పలయ్య, బుర్కి వెంకన్న, పసుల శ్రీనివాస్. తక్కలపల్లి రాజు, జిల్లా కుమారస్వామి పాల్గొన్నారు.

తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఊరట్టం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వెన్నెల హరీష్

నవతెలంగాణ-తాడ్వాయి

తపాల శాఖ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వెన్నెల హరీష్ అన్నారు. సోమవారం ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, జంపంగ`వాయి, ఊరట్టం కాలనీ గ్రామాలలో ఇంటింటికి తిరిగి తపాల శాఖ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీఎం హరీష్ మాట్లాడుతూ సుకన్య సమద్ధి యోజన, రికరింగ్ డిపాజిట్, తపాల జీవిత బీమా, గ్రామీణ తపాల జీవిత బీమా, టైం డిపాజిట్, ఫిక్స్ డిపాజిట్, ఐపీపీబీ ఖాతాలు ఇన్సూరెన్స్ మొదలైన పొదుపు ఖాతాలు చాలా ముఖ్యమైనవని అని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఏ బ్యాంకులకు వెళ్లనవసరం లేదని, మన గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో బ్యాంకులలో ఉన్న అన్ని రకాల సౌకర్యాలు అన్ని రకాల లావాదేవీలు మన పోస్ట్ ఆఫీస్‌లో ఉన్నాయని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో పేమెంట్స్ బ్యాంక్ ఖాతా ద్వారా ఆన్లైన్ సేవలు "ఫోన్ పే", "గూగుల్ పే" కూడా చేసుకోవచ్చు అని తెలిపారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





ఇదీ...'నేషనల్ హైవే రోడ్డే..!

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని భూపతిపేట గ్రామ శివారు నుండి వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాళ్లవాగు సమీపంలో రెండు జిల్లాల సరిహద్దు వద్ద 8 సంవత్సరాలుగా నేషనల్ హైవే-365 రోడ్డు అసంపూర్తిగా నిలిచిపోయింది. రోడ్డు నిర్మాణంతో పాటు, బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో సుమారు కిలోమీటర్ వరకు వాహనాలు ముందుకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడాల్సిందే. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో పెద్ద పెద్ద గుంతలు పడి అధ్వానంగా దర్శనమిస్తోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినప్పటికీ ఈ వర్షాకాలంలో కనీసం గుంతలు పూడ్చే దిక్కులేని పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానిక వాహనదారులు కోరుతున్నారు.



వైద్య సేవలో మానవత్వానికి సన్మానం

ప్రభుత్వ వైద్యులను సన్మానించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో తీవ్ర వర్షపాతాన్ని కూడా లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి వాజేడు మండలం పెనుగోలులో వైద్య శిబిరం నిర్వహించిన ములుగు జిల్లా డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్యను వారి బందంలోని ప్రభుత్వ డాక్టర్లను ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామీణాభివద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ భారీ వర్షం కురుస్తుండగా 3గుట్టలు, ప్రమాదకరమైన 3వాగులను తాళ్ల సాయంతో దాటి, సుమారు 18కిలోమీటర్ల దూరాన ఉన్న పెనుగోలు గ్రామానికి చేరుకుని వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని మంత్రి కొనియాడారు.

మంత్రి సీతక్క చిత్రపటాన్ని చిత్రీకరించి బహుకరించిన డ్రాయింగ్ టీచర్ రవీందర్

ఆదివాసి ఆడబిడ్డ ఆదివాసుల ఆశాజ్యోతి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్కకు ఆమె చిత్రపటాన్ని తాడ్వాయి ఆశ్రమ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ కొత్త రవీందర్ తన స్వయంగా చిత్రీకరించిన సీతక్కకు చిత్రపటాన్ని ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రికి బహుకరించారు.

తాడ్వాయి : మేడారంలో ఇటీవల మతి చెందిన సమ్మక్క పూజారి మల్లెల ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట రమేష్ మతుల కుటుంబాలను సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, స్థానిక నాయకులుతో కలిసి పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆమె వెంట కలెక్టర్ దివాకర టిఎస్, కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్, డి.ఎస్.పి రవీందర్, వివిధ శాఖల అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు ఇరుసవడ్ల వెంకన్న, రేగ కళ్యాణి, అర్రెం వచ్చు పటేల్, ఆషాడం మల్లన్న, పీరీల వెంకన్న, ఇప్ప నాగేశ్వరరావు, తండాల శ్రీను, చెర్ప రవీందర్, రానా రమేష్, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకటాపురం : ఏజన్సీలో ఆదివాసీల సమస్యలు పర్యటించాలని సోమవారం మండలంలో పర్యటించిన పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆదివాసుల సమస్యలపై గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిదొర మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఆగస్టు 9న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. గోండు దొర, కొమరంభీం, బీర్సాముండా వంటి ఉద్యమకారులను ఆదర్శంగా తీసుకొని నేటి ఆదివాసి విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

జలపరవళ్లు... అద్భుత జలపాతాలు...

నవతెలంగాణ-బయ్యారం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని అద్భుత జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రకతి ఒడిలో నుంచి జాలు వారుతున్న జల







పరవళ్లతో ఏడు బావులు, పెద్దగుట్టపై గల పాండవుల జలపాతం, బొల్లి జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. ప్రధానంగా ఏడుబావుల జలపాతాన్ని వీక్షించేందుకు యువత, ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. బయ్యారం మండలానికి సరిహద్దు చివరి ప్రాంతమైన మిర్యాలపెంట సమీపంలోని దట్టమైన అడవీ ప్రాంతంలో ఈ ఏడు బావుల జలపాతం జల సవ్వడితో పారుతున్నది. ఎత్తైన గుట్ట పై నుంచి పరవళ్ళు తొక్కుతూ బావి కింద బావి వరుసగా ఏడు బావులు పేర్చినట్లుగా ఈ జలపాతం ఏర్పడడం విశేషం. అదేవిధంగా చుట్టూ కొండలు ఎటు చూసినా అడవి, భూమత పచ్చని చీర కట్టినట్లుండే సోయగం అద్భుత జలపాతాలు బయ్యారం గుట్ట పై గల పాండవుల జలపాతం. కొండల పై నుంచి వంద అడుగుల ఎత్తు నుండి జారి పడే జల దార నెల తల్లిని ముద్దాడే అద్భుత సన్నివేశం. ఈ జలపాతాన్ని వీక్షించేందుకు యువకులు, ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తూ జలపాత అద్భుత దశ్యాన్ని ఆస్వాదించేందుకు బారులు తీరుతున్నారు. అదేవిధంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు సరిహద్దుల్లో ఉన్న గుట్టల నుండి నీటి ధారలు జాలువారుతున్నాయి. మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న మెట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో ఈ బోల్లి జలపాతం అందరినీ ఆకర్షింప చేస్తుంది. ఈ జాలువారుతున్న నీటి ధరలను చూసేందుకు మండల ప్రాంత యువత పరుగులు తీస్తుంది. కేవలం వర్షం పడినప్పుడే నీటి ధారలు పడే ఈ ప్రాంతాన్ని బొల్లి జలపాతంగా పిలుస్తారు. ఈ ప్రాంతం అంతా ప్రకతి ప్రియులను కనువిందు చేస్తోంది. వర్షం కురిసినప్పుడు ఎక్కువ నీటి ప్రవాహం ఏర్పడి జలపాతం గలగలలు ఎంతో ఆహ్లాదకరంగా వినిపిస్తోంది. ఈ బొల్లి జలపాతం అందరినీ ఎంతగానో ఆకర్షింప చేస్తుంది.

ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజం

విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ ఉద్యోగులకు కార్యాలయాల్లో బదిలీలు, పదోన్నతులు సహజమని, పని చేసిన చోట విధి నిర్వహణలో ఉద్యోగులు ప్రజల మన లను, ప్రశంసలు పొంద డం గర్వంగా ఉంటు ందని నెక్కొండ తహ సీల్దార్ రాజకుమార్ అ న్నారు. నెక్కొండ రెవెన్యూ కార్యాలయంలో పని చేసిన జూనియర్ అసిస్టెంట్ రఘు, టైపిస్టు సుధాకర్లు బదిలీపై వెళ్తున్న క్రమంలో రేషన్ డీలర్ల, రెవెన్యూ సిబ్బంది ఘనంగా వారిని సన్మానించి వీడ్కోలు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవి, ఆర్ఐ నరేందర్, సర్వేర్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ, కోశాధికారి పడాల శ్రీలత సురేందర్, కోశాధికారి సంతోష్, సహాయ కార్యదర్శి రమేష్, డీలర్లు వాగ్య నాయక్, గోవర్ధన్, జె. వెంకటనారాయణ, రాజేష్, రెవెన్యూశాఖ జూనియర్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

చట్టాన్ని చేతిలో తీసుకుంటే కఠిన చర్యలు : ఏసీపీ

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తిరుపతి హెచ్చరించారు. మండలంలోని బోటికాడి తండాలో ఆత్మహత్య చేసుకున్న భూక్యా తార ఆత్మహత్య చేసుకోలేదని హత్య చేశారని మతురాలి బంధువులు చౌరస్తాలో ధర్నా చేయడం, కారం పొడి ప్యాకెట్లతో పోలీసులపై దాడి చేద్దాం అనుకోవడం చట్టాన్ని చేతిలో తీసుకునే ప్రయత్నం చేశారు. చట్టాన్ని అతిక్రమించి ఎంతటి వారైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొందరు కావాలని పోలీసులపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని తెలిపారు. చౌరస్తాలో ధర్నా చేసిన విషయమై ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తిరుపతి, ఎస్సై వెంకన్న తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం | జులై 23, 2024 | www.navatelangana.com

ఇంఇంటా ఇన్నోవేటర్‌కు ప్రతిపాదనలు పంపాలి: వ్యవసాయాధికారి విజయ భాస్కర్

నవతెలంగాణ-భూపాలపల్లి



వ్యవసాయానికి సంబంధించిన తయారు చేసుకున్నటువంటి వ్యవసాయ పనిముట్లని ప్రమోట్ చేయడానికి ఇంఇంటా ఇన్నోవేటర్ కు ప్రతిపాదనలు పంపాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. సోమవారం వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల వ్యవసాయ అధికారులు రైతులకు ప్రజలు తెలియచేసి వాళ్ళలో ఉన్నటువంటి ఆలోచనలను పంపాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకై జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఆవిష్కరణల సమన్వయ కర్త జాడి నరేందర్ 9440411878 తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ నకు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాడి నరేందర్, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి: డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-గణపురం



ఆగస్టు 7 నుంచి 13 వరకు డ్రగ్స్ నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడు కుందాం.. అనే నినాదంతో యువకుల్ని ప్రజల్ని చైతన్యం చేస్తూ ఐక్యతో డ్రగ్స్ ను అరికట్టడానికి చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెయ్యికి పైగా యువకులు గంజాయి డ్రగ్స్ తీసుకుంటున్నట్టు డీవైఎఫ్ఐ అంచనా వేసిందని తెలిపారు దేశ భవిష్యత్తుపై సారించాల్సిన యువత దేశంలోని అనేక రంగాల లో రాణించే శక్తి సామర్థ్యాలు ఉన్న యువత దానిని, విస్మరించిందని విజ్ఞానం, విచక్షణ కోల్పోయి అరాచకాలకు, హత్యలకు పాల్పడే స్థాయికి గంజాయి డ్రగ్స్ మత్తులో ఏం చేస్తున్నామో తెలియనంత స్థాయి లో యువకులు ఉన్నారన్నారు గంజాయి డ్రగ్స్ మహమ్మారికి బానిసలు అవుతున్నారని ఈ మధ్యకాలంలోనే ప్రభుత్వం కూడా డ్రగ్స్ నిషేధానికి దష్టి పెట్టి అధికారులతో సమీక్షలు జరిపి ప్రభుత్వం కూడా కషి చేస్తుందన్నారు అది మాత్రమే సరిపోదు అని దాంట్లో యువకులు ప్రజలను భాగస్వామ్యం చేయాలని డీవైఎఫ్ఐ భావించిందని తెలిపారు. జిల్లా లో పాదయాత్ర చిట్యాల లో ప్రారంభమై 35 గ్రామాలను తాకుతూ 6 రోజులపాటు 120 కిలోమీటర్లు నడుస్తూ కాటారంలో ముగిస్తుందని. తెలిపారు. అదేవిధంగా యువకులు అత్యధిక శాతం డ్రగ్స్ అలవాటు కావడానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకపోవడమే కారణమన్నారు. ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లేందుకు ఈ పాదయాత్ర కొన్ని డిమాండ్లను కూడా పెట్టిందని సింగరేణి కోల్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయాలని, ఎరువుల కర్మాగారం ఏర్పాటు చేయాలని, సిమెంట్ కర్మాగారం ఏర్పాటు చేయాలని తెలిపారు జిల్లాలో ఉన్న గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి యువకులకు ఉద్యోగ, అవకాశాలు కల్పించాలనే డిమాండ్లతో ఈ పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్ యంగ్, ఉమెన్స్ జిల్లా కన్వీనర్ గడ్డం కవిత, యంగ్ మెన్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు పనికర రజిత, జిల్లా కమిటీ సభ్యురాలు బుర్ర స్వాతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

మండల బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుల డిమాండ్

నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని మల్హర్‌రావు మండల బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో మండల బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జీ ఆర్ఐ జి.నరేష్ కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్ అమలు చేసి వారికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వారం రోజుల్లో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలని అలాగే గొల్లకురుమలకు వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రూ.రెండు లక్షలు లబ్ధిదారుల ఎకౌంట్లో వేస్తామని ఇచ్చిన హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని విమర్శించారు. ఎంబీసి కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సమయం గడుస్తున్నా నేటికీ రాష్ట్రంలో ఉన్న మత్స్యసంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బీడ్లు ఆహ్వానించి రూ.వంద కోట్ల వరకు అవినీతికి తెర లేపినట్లు అర్థం అవుతుందన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో డిమాండ్ల పరిష్కారానికి చర్యలు ప్రారంభించకపోతే జిల్లా కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, బీజేపీ ఓబీసీ మోర్చా మండల నాయకులు ఐలపురం సందీప్, కోట నవీన్, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు మల్లెవేణి రమేష్, గాదనవేన రాజయ్య, అంగజాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఒకటి తరగతి నుండి మూడో తరగతి వరకు అంగన్‌వాడీ పాఠశాలలో కలపడాన్ని వ్యతిరేకి స్తున్నామని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి అన్నారు. సోమ వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.రమణ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టి. లింగారెడ్డి హాజరై మాటాడారు. నూతన జాతీయ విద్యా విధానం-2022లో భాగంగా ఒకటి నుండి మూడో తరగతి వరకు తరగతులను కలుపుతున్నారని, రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ విద్యారంగాన్ని మొత్తం ప్రైవేట్ పరం చేయడమేనని దుయబట్టారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్‌ఈపీ 2020 ని అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పావులు కదు పుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఈపీ-2020లో భాగమైన విధానాలను అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యా యులకు రావాల్సిన 5 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీని ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు నెలలు, సంవత్సరాలు గా మగ్గుతున్నాయని, వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకునే లోన్లు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు సత్వ రమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమా ండ్ చేశారు. ఇటీవల కాలంలో జరిగిన బదిలీలు, పదోన్నతులు ప్రక్రియలు తలెత్తిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, బదిలీలు అయిన ప్రతి టీచర్‌ను రిలీవ్ చేసి వారి ఖాళీలలో ప్రత్యామ్నాయం చూడాలని డిమాండ్ చేశారు. పదోన్నతులలో భాగంగా ఒకరికి రెండు లేదా మూడు పదోన్నతులు పొంది ఒక స్థానంలోనే జాయిన్ అయ్యారని మిగిలిన స్థానాలు ఖాళీలుగానే ఉన్నాయని, ఆఖాళీలను ఉన్న స్థలాలను తర్వాత సీనియర్ లకు పదోన్నతి కల్పించి భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇ.వీరేశం, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్. వీరన్న, హనుమకొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లాలోని అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

ఎనిమిది మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యా లయంలో సోమ వారం జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ 8 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగం పొందడం గొప్ప అదృష్టమని, దక్కిన అదృష్టాన్ని కాపాడుకోవాలని, క్రమశిక్షణతో పనిచేసి ఉన్నత పదవులు అధిరోహించాలని తద్వారా సంస్థకు కన్నవారికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంజీఎం(ఐఈడి) ఎస్.జ్యోతి, సీఎం ఓఏఐ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఫైనాన్స్) సీజే సురేఖ, డీవైపీఎంలు జి.రాజు, బి.శ్యాంప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డకు భారీ వరద.. 85 గేట్లు ఎత్తివేత..

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

తెలంగాణ-మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి సోమవారం మేడిగడ్డ బ్యారేజ్‌కి 9 లక్షల 54 వేల 310 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 19600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో యువకుడి మృతితో విషాద ఛాయలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే అంబటి పెల్లి గ్రామంలో నివసిస్తున్న బింగి శేఖర్ అనే యువకుడు (28) తండ్రి బింగి కిష్టయ్య. వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవారు. అతనికి పెళ్లి అయ్యి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. గ్రామంలో తన సొంత బంధువు చనిపోగా దహన సంస్కారాలు నిమిత్తం గ్రామంలోని చెరువు వద్ద అంత్యక్రియలు నిర్వహించి స్నానం చేయడానికి చెరువులో దిగిన యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతనిని చెరువు నుండి బయటకు తీసి సీపీఆర్ నిర్వహించగా కొద్దిగా స్పృహలోకి రాగానే వెంటనే మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో యువకుడు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. . నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు ఇద్దరు చిన్నపిల్లలు కావడంతో ప్రభుత్వం స్పందించి అతడి కుటుంబానికి సాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కుక్కల దాడి.. నాలుగు మేకలు మృతి..

రూ.40 వేలు నష్టం..





నవతెలంగాణ-మల్హార్ రావు

కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని కొయ్యూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మేకల యజమానుల కథనం ప్రకారం రోజులా సోమవారం ఉదయాన్నే మేకలను మేపేందుకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. అయితే మేకల కాపరి సాయంత్రం మేత కోసం ఊరుపక్కన మేపుతుండగా ఉరకుక్కలు ఒకేసారి మేకలపై దాడ చేసినట్లుగా వాపోయారు. కుక్కల దాడుల్లో లకావత్ సవేందర్ చెందిన ఒక మేక, అడపా సంపత్ కు చెందిన ఒక మేక, మొగిలి మల్లేష్ కు చెందిన ఒక మేకను కుక్కలు దాడి చేసినట్లు అవి అక్కడికక్కడే మేకలు చనిపోయినట్లుగా తెలిపారు. చనిపోయిన మరో రెండు మేకలు దొరకలేదని యజమానులు పేర్కొన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం తమను అదుకొని, కుక్కలను బెదదను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అపరిశుభ్రంగా పాతరుద్రారం..

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హార్ రావు.



మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోగల పాత రుద్రారం అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు ఆందోళనకు గుర వుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మిషన్ భగీరథ తాగునీరు కలుషితం కాకుండా చూడాలని పలుమార్లు అధికారులకు ప్రజలు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో 1, 6 వార్డుల్లో మురికి కాల్వలు చెత్త, చెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే గెట్ వాల్ మురుగు నీరుతో నిండిపోయి పైప్ లైన్ల ద్వారా ఇంటింటా మురికి నీరు సరఫరా అవుతుందని, అంతర్గత రోడ్లు బురమయం, ఇళ్ల ఆవరణలోకి మురికి నీరు, చేరుతుందని, ఏపుగా పెరిగిన గడ్డతో నిత్యం దోమలు, ఈగలు రాజ్యమేలుతున్నట్లుగా గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకొని గ్రామంలో మిషన్ భగీరథ గేట్‌వాల్‌లో ప్రవహిస్తున్న మురికి నీటిని తొలగించి, పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇల్లు లేని కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఇటీవల గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి మండ లంలోని అరిపిరాల గ్రామం సూర్య తండాకు చెందిన ఇంటి పైకప్పు కొంత భాగం కూలింది. వర్షం నీరు ఇంటిలోకి వస్తున్న విషయం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాద్ వారు తెలుసుకున్నారు. సోమవారం జాటోస్ పాండు కుటుంబానికి టార్పాలిన్ , దోమతెర రూ.1000, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, రేగురి వెంకన్న, సిహెచ్ నవీన్, బొనగిరి శంకర్,వళ్లపు నారాయణ పాల్గొన్నారు.



ప్రజావాణికి సమస్యల వెల్లువ

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూర్ ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. తొర్రూరు మం డలం అమ్మపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల విజయ తమ వ్యవసాయ భూమి సర్వే నెంబర్లు తప్పుగా పడ్డాయని వాటిని సరి చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు. తొర్రూరు గ్రామం మండలం కు చెందిన సర్వే బిక్షపతి, తమ భూమి రికార్డులలో తక్కువగా నమోదు అయినందున సర్వే చేసి సరి చేయాలని దరఖాస్తు చేశారు. వంతడుపుల గ్రామం నర్సింహులపేట పేట మండలంకు చెందిన ఐనాల వెంకటనర్సు తమభూమి ఎస్సారెస్పీ కాల్వ కింద పోయిందని, ఇప్పటివరకు నష్టపరిహారం డబ్బులు రాలేదని దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగళ పెళ్లి రామచంద్రయ్య తొర్రూ రు పట్టణ ప్రజల సౌకర్యార్థం డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. తొర్రూరు డివిజన్ పరిధిలో పూర్తయిన రెండు పడ కల గదులను కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపెళ్లి శ్రీనివాస్ దరఖాస్తు చేశారు. అధికంగా భూ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.



పడకేసిన పారిశుధ్యం...

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ- దంతాలపల్లి

చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మారి దుర్గంధం వెదజల్లుతూ దోమలు, ఈగలు ప్రబలుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజలు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని మండలంలోని ఆగంపేట గ్రామవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, జిల్లా పంచాయతీ అధికారులు సైతం ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని చెబుతుంటే మండల పరిధిలోని ఆగపేట, దొనకొండ, ఆయా గ్రామాల్లోని దీనికి విరుద్ధంగా ఎక్కడి మురుగు నీరు అక్కడే పేరుకుపోతున్న దని కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తు న్నారని ప్రజలు బహాటంగా విమర్శిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ గ్రామాలలో బజారులన్నీ బురద మాయమై మురుగు నీరు నిలిచి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం బ్లీచింగ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించిన దాఖలాలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి సీజనల్ వ్యాధుల నుంచి గ్రామస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నానా ఇబ్బందులు పడుతున్నాం

గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా బురద పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు ఏ రోజు పట్టించుకోవట్లేదు. దీంతో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో తాగునీటికి ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. ఉన్నత అధికారులు దృష్టి సావించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండి శ్రీనివాస్

నిధులు లేమితో పనులు సాగటం లేదు

ఏ చిన్న పని చేయాలన్న నిధులు అవసరం ఉన్నందున ఏ పనికి ప్రాధాన్యత ఇవ్వలేకపోతున్నాం. చాలాకాలంగా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల కావడం లేదు ఏదేమైనా సంబంధిత కార్యదర్శి ద్వారా ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సత్వరమే ప్రయత్నిస్తాం.

- ఎంపీఓ అప్సర్ పాషా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సొసైటీలో సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.1,98,000 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాసమల్ల నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రవి నాయక్, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా విద్యార్థి నాయకుల ఎన్నికలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సోమవారం పాఠశాల విద్యార్థి నాయకుడి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాసరి మధు మాట్లాడారు. భారత ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగం ఇచ్చిన హక్కును విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించామన్నారు. శ్రీ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య మేడం, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, పీఈటీ యాకన్న, సీసీఏ ఇన్‌చార్జి శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజానీకం నుండి ప్రధాన మంత్రి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యా విధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, చింటూ, వినేష్, శ్రీదేవి, హనుమంతు, ప్రకాష్, రహీం, వెంకన్న దినేష్, కావ్య, జీవనజ్యోతి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'బాధితులకు అండగా ఉండడమే లక్ష్యం'

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో మృతిచెందిన కుటుంబానికి అండగా ఉండటమే ఎన్‌జిఎఫ్ లక్ష్యం అని ఆ సంస్థ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్ల మహిపాల్ రెడ్డి అన్నారు బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన చింతకుంట్ల మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బొల్లు అశోక్, తాళ్ళ ప్రభాకర్ రెడ్డి, పెరుమాండ్ల సుమన్, షేక్ అజీమ్, చిర్ర వెంకన్న, రాపాక నవీన్, ఎడెల్లి రమేష్, అక్కెర శ్రీనివాసాచారి, గ్రామస్థులు బొల్లు మురళి, చింతకుంట్ల యాకయ్య, జెల్ల సోమయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రగతి సేవా సమితి సెక్రటరీ గద్దల జానూ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుండి పొదుపు చేసుకోవాలనీ, ఆర్థిక ,అభివృద్ధి చెందాలని తెలిపారు. ఖర్చులు తగ్గించుకొని పొదుపులు పెంచుకొని సిబిల్ స్కోర్ పెంచుకోవాలని అన్నారు. సిబిల్ స్కోర్ పెంచుకోవడం ద్వారా బ్యాంకు రుణాలు పొందవచ్చు అని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలకు రాయితీ వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెడుపాక వెంకన్న, ఆశోకు, రాధిక, సంధ్య అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా సురేష్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన బాదావత్ సురేష్ నాయక్‌ను భారతీయ జనతా పార్టీ యువమోర్చ మండల అధ్యక్షుడిగా నియమించినట్టు నెల్లికుదురు మండల బీజేపీ అధ్యక్షుడు భాను ప్రసాద్ ఒక ప్రకటనలలో తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గుర్తించి బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చిన బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శికి, మాజీ ఎంపీటీసీ మదన్ లాల్ నాయక్ కి,జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్లపై గుంతలు పూడ్చిన పోలీసులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై తొర్రూర్ మండలం శివారు నాంచారి మడూర్, మాటేడు గ్రామాల వరకు ఎన్ హెచ్ 563 నేషనల్ హైవేపై అకాల వర్షాల వల్ల అక్కడక్కడ గుంతలు పడ్డాయి. దీంతో రోడ్డుపై నీరు నిలిచి ప్రయాణికులకు కనిపించక ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. నేషనల్ హైవే అధికారులు పరిశీలించి వెళ్లారే తప్ప గుంతలు పూడ్చలేదు. దీంతో తొర్రూర్ పోలీసులు సీఐ సంజీవ్, ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రమాదాల నివారణ కోసం ముందు జాగ్రత్తగా సిబ్బందితో సిమెంట్, కంకర, మట్టితో గుంతలు పూడ్చారు. దీంతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు లక్ష్మి ఆకస్మిక మృతి

మహిళా పోరాటాలకు తీరని లోటు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్

నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల పోరాటాలు నిర్వహిస్తూ మహిళల సమస్యలపై అనునిత్యం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) కురవి మండల కమిటీ సభ్యురాలు చెలగొల లక్ష్మి(57) ఆకస్మికంగా విద్యుత్ షాక్ తో మృతిచెందారు. ఆమె మృతి పట్ల పార్టీ నాయకత్వం తీవ్ర సానుభూతి సంతాపం ప్రకటించింది. వివరాల్లోకెళ్తే.... సోమవారం కొరివి మండలం నేరడ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు చెలగోల మల్లయ్య సతీమణి లక్ష్మి గ్రామ శివారులోని తమ స్వంత వ్యవసాయ భూమిలో పొలానికి నీళ్లు పెట్టడం కోసం వెళ్లింది.మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై సొమ్మసిల్లి పడిపోయారు. సమీపంలో ఉన్న పశువుల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని లక్ష్మిని మహబూ బాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మానుకోట ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని నేరడకు తరలించారు.



ప్రజా ఉద్యమాల్లో చెరగని ముద్ర

ప్రజా ఉద్యమాలలో నిరంతరం పోరాడే లక్ష్మి మతి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. నాలుగు దశాబ్దాలుగా భార్యాభర్తలు ఇద్దరు సీపీఐ(ఎం) ఉద్యమంలో పనిచేస్తున్నారు. మండల స్థాయిలో వ్యవసాయకార్మికులు, మహిళలు హమాలీల సమస్యలపై ప్రతినిత్యం పోరాటాన్ని నిర్వహించారు ప్రజల పక్షాన పని చేశారు. లక్ష్మి మృతి గ్రామస్తులను మండల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసింది లక్ష్మికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు లక్ష్మీ మృతిపట్ల పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు గునిగంటి రాజన్న, సుర్జపు సోమయ్య, అల్వాల వీరయ్య, కొరవి మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటు అని అన్నారు.

నేడు అంత్యక్రియలు

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన లక్ష్మీ అంత్యక్రియలు నేడు నేరడ గ్రామంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు.

నేటి తరానికి దాశరథి పాఠాలు అందించాలి

ప్రభుత్వమే దాశరథి వేడుకలు నిర్వహించాలి

కవి గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించిన దాశరథి కష్ణమాచార్యులు రచనలు షేక్ ఫియర్ కు ఏ మాత్రం తీసుకోవని దాశరథి జీవిత చరిత్రను తెలుగు రాష్ట్రాలలో పాఠాలుగా నేటితరం విద్యార్థులకు అందించాలని కవి గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు సోమవారం మహబూబాబాద్ లో దాశరథి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దేశపతి శ్రీనివాస్ తెలంగాణ మాజీ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి ప్రభుత్వ విప్పు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ తేజవతి రామచంద్ర నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు టీఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కే దేవి ప్రసాద్ దాశరథి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు దాశరథి పుట్టిన గ్రామమైన చిన్న గూడూరు నుంచి మహబూబాబాద్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు మానుకోట లోని ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు దాశరథి వేడుకలు ఏడాది మొత్తం ఘనంగా నిర్వహించాలని కోరారు తెలుగు భాష రంగానికి ఆయన చేసిన సేవలను విస్తతంగా అందించాలని కోరారు తెలంగాణ ప్రజల బానిస సంఖ్యలను పెంచడానికి దాశరథి తన పద్యాలు రచన ద్వారా నిజాం సర్కారును ఎదిరించి చరిత్ర లిఖించాడని అన్నారు సాహిత్యం ద్వారా నిజాం సర్కారుకు నిద్రపోకుండా ప్రజలను చైతన్య పరిచే రచనలు చేశారని అన్నారు తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పోరాడే ప్రాణాల సైతం ఫణంగా పెట్టారని అన్నారు నిజం సర్కారు సాగిస్తున్న దురాగతాలను ఆకత్యాలను ఎండగట్టి రచనల ద్వారా ప్రజల చైతన్యం చేసి పోరాట పటిమ నూరిపోచారని అన్నారు నైజాం సర్కారు దాశరథిని అనేకసార్లు జైలలో పెట్టిన కూడా వెన్ను చూపక జైలు గోడల మధ్యనే నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా రచనలు చేశారని అన్నారు దాశరథి శత జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మానేని వెంకన్న కమిటీ సభ్యులు గొనిగంటి కమలాకర్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు జర్నలిస్ట్ యూనియన్ సంఘం నాయకులు అడ్డగోడ రాజేష్ శంకర్ గౌడ్ సిడబ్ల్యుసి చైర్మన్ డాక్టర్ సుంకరనేని నాగ వాణి పాల్గొన్నారు



వేధింపుల కేసులో వ్యక్తికి ఏడాది జైలు : ఎస్సై

నవతెలంగాణ-తొర్రూరు

మహిళను వేధించిన కేసులో తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన కొండపల్లి వెంకన్నకు ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధిస్తూ తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత సోమవారం తీర్పు ఇచ్చారు. తొర్రూరు ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం 2018లో తొర్రూర్‌కు చెందిన ఒక మహిళను కొండపల్లి వెంకన్న లైంగికంగా వేధిస్తున్నట్లు దరఖాస్తు చేశారు. అప్పటి ఎస్సై సిహెచ్ నగేష్ కేసు నమోదు చేసి చార్జి సీటు ఫైల్ చేశారు. కోర్టులో సాక్షాదారాలను సకాలంలో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేవతి దేవి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరత సదర్ వ్యక్తికి సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు. సకాలంలో సాక్షులను కోర్టులో హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుల్ బిళ్ళ సతీష్‌ను డిఎస్పి వి సురేష్, సీఐ సంజీవ అభినందించారు.

అసెంబ్లీలో చర్చించాలి : ఐకేపీ వీఓఏలు

నవతెలంగాణ-గార్ల

ఐకెపి వివోఏలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ నెల 24వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత మౌనిక, మండల కార్యదర్శి యం.వినోద కోరారు. మండల కేంద్రం లోని సొసైటీ కార్యాలయానికి సోమవారం వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వివోఏల సమస్యలను అసెంబ్లీ లో చర్చించాలని ఐకెపి, వివోఏల సంఘం అధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వివోఏల పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని, అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించు కోవడం కష్టంగా మారుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వివోఏలు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని అనేక సార్లు సమస్య లపై ఆందోళనలు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. నూ తనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైన వివోఏల సమ స్యలను అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి వివోఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లో కోరారు. మండల నాయ కులు తాళ్లపల్లి రమా, వెంకటేష్,జ్యోతి, చంద్రకళ పాల్గొన్నారు.

పెద్దవంగర ఎస్సైగా ఉపేందర్

నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఉపేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన మహేష్ ఖమ్మం జిల్లాక బదిలీ పై వెళ్లారు. ఎస్సై ఉపేందర్ బయ్యారం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ బదిలీ పై పెద్దవంగర స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

నవతెలంగాణ -ఇనుగుర్తి

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబాల వివరాల ప్రకారం ఎస్సై మురళిధర్‌రాజ్ సోమవారం వివ రాలు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన యువకుడు సంగెం రామ కృష్ణ(21) ప్రైవేట్ రైల్వే కాంటాక్ట్ పద్ధతిలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా ఆయన మానసికంగా బాధపడేవాడు. గత శుక్రవారం తమ వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగుతున్నట్లు వాట్సాప్ స్టేటస్‌లో పెట్టాడని విషయం తెలుసుకున్న కుటుం బీకులు సంఘటన స్థలానికి చేరుకొని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ధరణి ఆసుపత్రిలో చేర్పించగా మృతిచెందాడు. మృతుడి తండ్రి యాకన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా 'ఫై డే' ప్రదర్శన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో సోమవారం జాతీయ ఫై డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఫై ఆకారంలో ఉండి ప్రదర్శన చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఫై ప్రాము ఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏకాంబరం, సదానందం, యాకాంబరం, సత్యనారాయణ, నాగేందర్, బాలశౌ రెడ్డి, రాజేంద్ర చారి, బిక్షపతి, పిడి కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ యాకయ్య మృతి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డు ఆఫీసర్ జటంగి యాకయ్య(37) సోమవారం తెల్లవారుజామున ఖమ్మం రోడ్డు ప్రమాదంలో మతిచెందారు. బంధువులు తెలిపిన కథనం ప్రకారం జిల్లాలోని దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన జటంగి యాకయ్య యాదవ్, రెవెన్యూ డిపార్ట్మెంట్ లో వీఆర్ఓగా పనిచేశారు. ఇటీవల కాలంలో రెవెన్యూ సిబ్బందిని మరిపెడ మున్సిపాలిటీకి ప్రభుత్వం కేటాయించగా, 4వ వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం డ్యూటీ చేసిన యాకయ్య ఆయన సతీమణి గ్రూప్ వన్ పరీక్ష లు రాయడానికి ఆయన సతీమణి తో కలిసి ఇద్దరు భార్యకు హైదరాబాదులో , ఆయనకు ఖమ్మం పరీక్ష కేంద్రం పడింది, ఆయన భార్యను బస్సు ఎక్కించటానికి బస్టాండ్ వైఫ్ వెళ్లగా మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవరు అతివేగంతో వచ్చి బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిపారు. దీంతో వెనకాల ఉన్న యాకయ్య భార్య తొంటికి , తలకు తీవ్ర గాయాల కాగ ఆమె స్పృహ కోల్పోగా, యాకయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కాగా యాకయ్య యాదవ్ మృతి పట్ల మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, తాహాసిల్దార్ డీ సైదులు ఖమ్మం వెళ్లి సంతాపం తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగృహమైన దాట్లకు తరలించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన మతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో వేణుమాధవ్

నవతెలంగాణ పెద్దవంగర

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని కోరారు. ఏపీఎం రమణాచారి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు, మండల ప్రత్యేక అధికారి మరియన్న, ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. మండల కేంద్రంలోని లైన్ డిపార్ట్మెంట్ రాజు ఎంపీడీవో బాలరాజుతో కలిసి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ, విష జ్వరాల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్యం పట్ల ఇబ్బంది ఉంటే స్థానిక వైద్యాధికారిని సంప్రదించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ఫ్రైడే ఫ్రైడే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది సీహెచ్ఓ శాంతమ్మ, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు రవి, మంగమ్మ, సాయిని సుల్తానా, అంగన్‌వాడీ సూపర్వైజర్స్ మల్లీశ్వరి, నాగమణి, ఉషారాణి విజయ, పీడీఎంఓ స్వాతి, రవళి వెంకన్న త్రివేణి, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రసన్న వినీత్ రమ్య, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

నవతెలంగాణ పెద్దవంగర

ప్రజల మన్ననలు పొందేలా అధికారులు విధులు నిర్వహించాలని వడ్డెకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీ రవి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన శివరాత్రి మురళి ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులకు బదిలీలు సహజమని, ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో సేవలందించాలన్నారు. డాక్టర్ రాజు కుమార్, అంగన్వాడీ టీచర్ సుకన్య, కారోబార్ పరుశరాములు, ఆశ వర్కర్ హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, సీఏ నిర్మల సత్యం, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండలంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన రెండు పడకల గదుల నిర్మాణంలో, ఇండ్లు ఇప్పిస్తామని జరుగుతున్న అక్రమ వసూళ్లపై పూర్తి విచారణ జరిపించి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించాలని స్థానిక మాజీ జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ప్రతినిధి బందం కోరారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెకర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తొర్రూర్ మండలం రూరల్, అర్బన్ ప్రాంతాల్లో గత ప్రభుత్వం 712 డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు ఇచ్చిందని, ఇందులో సుమారుగా 390 పూర్తయినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు. కొన్నింటిని లబ్ధిదారులకు కేటాయించగా ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయని అన్నారు. తక్షణమే అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికే కేటాయించాలని కోరారు. స్థానిక 6వవార్డులో 163 ఇండ్లు మంజూరు కాగా వాటిని గత నాలుగు సంవత్సరాల నుండి కాంట్రాక్టర్లు కడుతూనే ఉన్నారని, అదనపు నిర్మాణం చేపడుతామని చెప్పి లక్ష రూపాయల నుంచి 2 లక్షల వరకు ఒక్కొక్క లబ్ధిదారుని నుండి వసూలు చేస్తున్నారని సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ ఎస్ అంకుష్, మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, బోలగాని వెంకన్న, మంగళపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు చేపట్టాలి : వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ముల్కనూరు పిహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయం లో అన్ని విభాగాల ప్రభుత్వ అధికారుల తో సోమవారం నిర్వహించిన టాస్క్ ఫోర్స్ సమావేశం లో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పై కళాశాలలు, పాఠశాలలు,వసతి గృహాలు, గ్రామీణ ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫీవర్ సర్వే, డ్రైడే -ఫ్రైడే, అవగాహన ర్యాలీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలినట్లు గుర్తించి సమాచారం అందిస్తే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, తాహాశీల్దార్ రవీందర్, ఎంపివో రజిని, ఎపియం నరేందర్, ఐసిడియస్, ఆరోగ్యపంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలె క్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, డీఆర్వో వైవి.గణేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్‌లు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పరిష్కరించాలని వారు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పరిష్కరించాలని కోరు తూ 142 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షణకు కృషి చేద్దాం

న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని న్యూ లయోలా హై స్కూల్, కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ కుమార్‌పల్లిలో న్యూ లయోలా హై స్కూల్ వారి ఆధ్వర్యంలో చెట్లను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో పలు చెట్లను విద్యార్థులతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి చెట్లనాటి అనంతరం ర్యాలీ నిర్వహించి మొక్కల విశిష్టత గురించి ప్రతిఇంటికి వెళ్లి విద్యార్థులు చెప్పడం జరిగింది. ఇంటికొక చెట్టుఉండాలని భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలంటే చెట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏటా మనం చెట్లు నాటుతున్నాం కానీ దాన్ని పరిరక్షించుకోలేకపోతున్నామని ప్రభుత్వాలు దీని మీద దృష్టి సాధించి చెట్లను నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమముగా ముందుకు సాగాలని న్యూ లయోలా స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం పాల్గొన్నారు.

ఘనంగా బోయినపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం అనుక్షణం పనిచేస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలఖ పత్ర పోషించి, నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకుడు వినోద్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్, బీఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, మదన్మోహన్రావు, వెంకటేష్ యాదవ్, జంగం రాజు, శ్రీనివాస్ ,కొమురయ్య, సాంబమూర్తి, రాజకుమార్, బొల్లా శ్రీను, సుమన్ ,మదర్, ప్రహ్లద్, సాంబరాజు, ఆర్కె, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



నవతెలంగాణ-పరకాల

నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ ఎన్నో రచనలు కవిత్వాలు రాసిన దాశరథి జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగ ళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో దాశరథి చిత్రపటానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ అశోక్ ,డాక్టర్ రాజయ్య, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఇందిరా, డాక్టర్ ఓదెలు సుస్మిత డాక్టర్ అనిత, సంజయ్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బర్ల బాలయ్యకు డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధకుడు బర్ల బాలయ్య కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బర్లబాలయ్య 'రామా చంద్రమౌళి కథ లు సమగ్ర విశ్లేషణ' అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య వి.శ్రీదేవి ప ర్యవేక్షణలో పూర్తిచేశారు. హనుమకొండకు చెందినా డాక్టర్ బర్ల బాలయ్య ప్రస్తుతం హనంకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలుగు అ ధ్యాపకులుగా పని చేస్తున్నారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు బాలయ్యను అభినందించా రు.

మిర్చి పంటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోలు గ్రామ రైతులకు రైతువేదిక లో పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ(ఎన్జీవో) ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎస్పీ సంస్థ కేరళ ద్వారా హసన్ పర్తి ఎఫ్పీవో మిరప పంట సాగుపై రైతులకు శిక్షకులకు ఎస్ఎస్-ఎస్పీ మాస్టర్ ట్రైనర్ కే.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐపీఎం పద్ధతులు సేంద్రియ సాగు విధానం, పంట కోతల విధానం అలాగే మార్కెటింగ్ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోతన ఎన్జీవో సీఈఓ జి.వెంకట్ రెడ్డి, నడికూడ ఎఫ్పీవో డైరెక్టర్ నారగని రమేష్, పోతన ఎన్జీవో ఎఫ్పీవో కో ఆర్డినేటర్ బియ్యాల ప్రశాంత్, వరికోలు ఎఈఓ కల్యాణి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన ఉస్సెన్ పెద్ద కుమారుడు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంటెస్ట్ జడ్పీటీసీ అభ్యర్థి పోరెడ్డి మల్లారెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులనుపరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కత్తుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓర్రే ఐలయ్య గ్రామ ఉపాధ్యక్షులు గువ్వల రామ్ నర్సయ్య, యూత్ అధ్యక్షులు అనిల్ యాదవ్, ఓర్రే బాలరాజు యాదవ్ , పిట్టల ఉప్పలయ్య ,నక్క జాని , సంగీ ఐలయ్య ,చిలుకూరి మల్లారెడ్డి, కొండేటి రాంరెడ్డి ,బింగి జగన్‌లు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దళిత,గిరిజనుల సమగ్ర అభివృద్ధిపై రెండు రోజులు అసెంబ్లీ లో చర్చించిదళిత,గిరిజనులకు కాంగ్రెస్ ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం తదితర హామీలను నేరవేర్చే విధం గా ప్రభుత్వం చోరవ చూపాలని, దళిత అభివృద్ధి శాఖకు వెంటనే మంత్రిని నియమించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచ రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లోని భారత రాజ్యాంగ కూడలిలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్,జిల్లా నాయకులు ప్రసంగి,మోరే అయిలయ్య, సాంబయ్య, రాజు, కిరణ్,ప్రసాద్, రవి,కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్ట్‌లో 18 ఫీట్ల నీటిమట్టం

- నిండుకుండలా జలాశయం.. అలుగు పోస్తున్న వైనం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టుకు ఎగువ నుండి వచ్చిన వరద నీటితో ప్రాజెక్టు నిండిపోయి నిండుకుండలా మారి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టులో భారీగా నీరు చేరడంతో సోమవారం 18 ఫీట్ల నీ టిమట్టానికి చేరుకొని అలుగు పోస్తోంది. ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరడంతో ఖరీఫ్, రబీ సీజన్ కు సాగునీటి సమస్య తలెత్తదని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చలివాగులో సమృద్ధిగా నీరు ఉంటేనే శాయంపేట, పరకాల, రేగొండ, చిట్యాల మండలాలకు సాగునీటితో పాటు, శాయంపేట, పరకాల మండలాలకు మిషన్ భగీరథ పథకంలో తాగునీరు అందిస్తుంది.

బీసీలు శాసించే స్థాయికి ఎదగాలి



నవతెలంగాణ-హనుమకొండ

బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని, ఆ సంకల్పంతో దేశమంతా బీసీ ఉద్యమాన్ని విస్తరించి, ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగురవేసేందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఆగస్టు 7న పంజాబ్‌లోని అమృత్ సర్‌లో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ వాల్ పోస్టర్‌ను సోమవారం హన్మకొండలోని బాల సముద్రం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించే బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడడానికి కారణం చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడమేనన్నారు.దేశజనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడంతో అడుక్కునే స్థాయిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్యయాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్ గౌడ్, పంజల మధు, దాడిరమేష్‌యాదవ్, కురిమిళ్ల శ్రీనివాస్, తాళ్లపెల్లి రమేష్, పంజల జ్ఞానేశ్వర్ గౌడ్, కడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠత్మకూర్ గ్రామ శివారులో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతూ రాకపోకలకు అంతరాయం జరగకుండా సదరు కాంట్రాక్టర్ గత కొన్నినెలల క్రితం తూతూ మంత్రంగా బైపాస్ రోడ్డు నిర్మించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బైపాస్ రోడ్డు తెగిపోవడంతో పరకాల నుండి హనుమకొండకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు అప్రమత్తమై రాకపోకలు నిలిపివేయగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులతో కలిసి కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డు ను, నూతన బ్రిడ్జి పనులను పరిశీలించారు. వర్షాలు ముగియగానే వాహనాదారులకు ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రహదారి ఏర్పాటు చేసేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాణ్యతతో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, నడికూడ తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు, డిఈ గౌస్, ఏఈ గోపి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ఎస్సార్ విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ ఎ.వరదారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో ప్రథమ సంవత్సరం బిటెక్, బీబీఏ, అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సార్ విద్యా సంస్థలంటే తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం ఉంటుందన్నారు. ఈ సంస్థలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందనే నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పిస్తున్నారని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ముకాకుండా ఎస్సార్ విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన, నైపుణ్యమైన విద్యను అందించే బాధ్యత బోదన సిబ్బందిపై ఉందన్నారు. ఎస్సార్ విద్యా సంస్థల కరికులం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయ విద్య, బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్య ద్వారా విద్యార్థులు గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రతి బోధకుడు కృషి చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఎస్సార్ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయి 98వ ర్యాంకు సాధించడం గొప్ప విషయమన్నారు. ఎస్సార్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గె మాట్లాడుతూ యూనివర్సిటీ పేరెన్నికగన్న విదేశీయ యూనివర్సిటీలతో ఒప్పందాలు కుదుర్చుకొన్నదని, దాని ద్వారా కరికులం, డిజైనింగ్ విదేశాలలో ఉన్నత విద్యకు అనుకూలంగా ఉందన్నారు. ప్రాబ్లం సాల్వింగ్ అనే అంశం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు.

మైక్రో సాఫ్ట్ లాంటి సంస్థలతో పాటు ప్రముఖమైన కంపెనీలలో కూడా విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమన్నారు. ఎస్సార్ విద్యా సంస్థలలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాలల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి, డీన్ ఫ్యాకల్టీ డాక్టర్ వి.మహేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ కె.విజయ్‌కుమార్, రూపేష్‌కొట్టె, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాలరాజు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఆర్. బాలరాజు బాధ్యతలను స్వీకరించారు. మహబూబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహిస్తున్న బాలరాజును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగా హనుమకొండ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. బాధ్యతలు స్వీకరించే ముందు బాలరాజు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అనంతరం తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన ఈడీ బాలరాజును కార్యాలయ సూపరింటెండెంట్ జయరాజ్ తో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ డిక్లరేషన్ అమలుకు తహశీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రేటర్ 66వ డివిజన్ ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మ హ్మద్ రహీమ్ కి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెపెల్లి రామచంద్రారెడ్డి, పిట్టల కుమార స్వామి, మేకల హరిశంకర్, దాసరి రాజు, మారం తిరుపతి, చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, పర్లపెల్లి రాజు కుమార్, మట్టెడ సుమన్, ఇమ్మడి కరుణాకర్, కుంబార్కార్ సాయికిరన్, గురుమూర్తి శివ కళ్యాణ్, పెద్దమ్మ కుమారస్వామి, శీలం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుభాషిణికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకష్ణ, కోమటి రాజశేఖర్, కోడేపాక సంజీవరావు, కడారి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పరకాల : ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని మంగళవారం స్థానికతహసిల్దార్ వెంకట భాస్కర్ కు బిసి జిల్లా అధ్యక్షులు స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్, బిక్షపతి, రాజభద్రయ్య, మేఘనాథ్, దేవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ లక్ష్యమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రం హసన్‌పర్తి జెడ్పీఎస్ఎస్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీలతశ్రీహరితో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ఉపాధ్యా యుల పాత్ర కీలకమన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దగలిగితే ఉపాధ్యాయులకు మనుగడ ఉంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత శ్రీహరి, మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాజోజు రమేష్‌కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుమాదేవి, విజయలక్ష్మి, బిట్టవరం శ్రీధర్‌స్వామి, మధుకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విష్ణుమూర్తి, యాదగిరి, కవిత, సుజిత ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దాశరథి రచనలు భావితరాలకు స్ఫూర్తి

నవతెలంగాణ-హసన్‌పర్తి

దాశరథి కృష్ణమాచార్య రచనలు భావితరాలకు స్ఫూర్తి అని మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సంకెపల్లి శ్రీనివాస్ అన్నారు. మాతశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో దాశరథి కష్ణమాచార్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన బోధన సిబ్బందితో కలిసి దాశరథి కష్ణమాచార్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, ఓదెలు, సుధీర్, పుష్పరాజు, రాజేంద్రప్రసాద్, కవిత, మంజుల, దివ్య, సాయి, శిరీష, శివాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జేఎన్ఎస్‌లో బ్యాడ్మింటన్ పోటీలు

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పింగిళి రమేష్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-17 బాల బాలికలకు బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 23 నుండి 26 వరకు స్థానిక వరంగల్ క్లబ్ హనుమకొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించ బడుతాయని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పింగిళి రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పోటీలను కిట్స్ ఇండోర్ స్టేడియంలో కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ చాంపియన్షిప్‌లో పాల్గొనడానికి వివిధ జిల్లాల నుండి 250 మంది క్రీడాకారులు వస్తున్నారన్నారు. పోటీల నిర్వహణకు 15 మంది టెక్నికల్ ఆఫీసియల్స్‌ను నియమించడం జరిగిందన్నారు. పోటీల ప్రారంభానికి అతిథులు గా అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కిడాంబి నందగోపాల్, విద్యాదర్‌లు హాజరై క్రీడాకారులనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

లక్ష్మీపురంలో అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు



నవతెలంగాణ-ఐనవోలు

లక్ష్మీపురం గ్రామంలో రెండు రోజులుగా భారీ వర్షం కురిసిన సందర్భంగా కాలు పెట్టేందుకు ఖాళీగా లేదు. నాటు వేసే పొలానికి ఏం తక్కువ కాదన్నట్లుగా లక్ష్మీపురం గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారైంది. అడుగుతీసి అడుగు వేయాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి కుంటలను తలపిస్తుంది. స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినా కనీసం తట్టెడుమట్టి పోయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్తులు అందరూ కలిసి రోడ్డు అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో నాయకులు , అధికారులను కలవడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ఎక్కడ వేసిన గోంగలి ఎక్కడి లాగానే కనిపిస్తుంది. అంతర్గత రోడ్లు బురదమాయంగా మారి నడవలేని స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ స్పందించి తమ సమస్యలపై ప్రత్యేక దష్టి సారించాలని గ్రామంలోని అంతర్గత రోడ్లను సిసిరోడ్లుగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వంగపహాడ్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

9 మంది అరెస్టు - రూ.11,680 నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి పోలీసు స్టేషన్ పరిధి వంగపహాడ్‌లో ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్ ఆదేశాల మేరకు ఎస్సై దేవేందర్ పోలీసు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. వంగపహాడ్‌కు చెందిన బాలబోయిన మల్లయ్య ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద రూ.11,680 నగదుతో పాటు 9 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు. ఈ దాడులలో ముసుకు రమేష్, గొర్రె వెంకటేష్, బొల్లె బోయిన మల్లయ్య, గుర్రపు రవీందర్, కోరే కుమారస్వామి, గోనె కేశవ్, బైరగాని పరమేష్, వేముల రాజు ఉండగా రాజశేఖర్ పారిపోయినట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. పేకాట రాయుళ్లను పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్సై దేవేందర్ తో పాటు క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్, మధు, వివేకానంద, రాజశేఖర్ లను ఇన్ స్పెక్టర్ సురేష్ అభినందించారు.

సాంబశివరావుకు డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ పరిశోధకుడు సాంబశివ రావు ఎస్, కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ సాంబశివరావు ఎస్ 'ఏ స్టడీ ఆన్ హ్యాంకల్, తోప్లెటజ్ డిటెర్మినాంట్స్ అండ్ బిలినియర్ ట్రాన్స్ఫర్మేషన్స్' అనే అంశం పై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.భారవి శర్మ పర్యవేక్షణలో పూర్తీ చేశారు. డాక్టర్ సాంబశివరావు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

శాట్ చైర్మన్‌ను సన్మానించిన డివైఎస్ఓ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శాట్ కే.శివసేనారెడ్డిని హనుమకొండ డీవైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్ ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని ఎల్ బి స్టేడియం శాట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ కె.శివసేనా రెడ్డి తెలంగాణ జిల్లాలోని డివైఎస్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ శాట్ చైర్మన్ కు హనుమకొండలోని క్రీడా వసతుల గురించి గురించి వివరించారు. ఇప్పటికే ఐదు క్రీడాంశాలలో రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ఏర్పాటు చేశామని చెప్పారు. వీటితోపాటు వివిధ క్రీడాంశంలో పేఅండ్‌ప్లే కింద కోచ్ లు పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధునాతన స్టేడియం అవసరమని సూచించారు. త్వరలో హనుమకొండ స్టేడియాన్ని విజిట్ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శాట్ చైర్మన్ త్వరలో సందర్శిస్తానని తెలిపారు.

ఎన్ఐటి వరంగల్‌లో ఇన్‌స్పైర్ మనకు స్టూడెంట్ మెంబర్షిప్ ప్రోగ్రామ్ ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటి వరంగల్‌లోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ లో రెండు రోజుల ఇన్స్పైర్ మనకు స్టూడెంట్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలనుండి 6-10వతరగతి చదువుతున్న మొత్తం 26 మంది విద్యార్థులు తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్‌సుబుధి స్ఫూర్తిదాయకమైన ప్రారంభ వ్యాఖ్యతో కార్యక్రమం ప్రారంభమైంది. తను విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే మనస్తత్వాన్ని పెంపొందించడాన్ని నొక్కి చెప్పారు. మొదటి రోజు ఎన్ఐటి వరంగల్‌లోని ప్రొఫెసర్‌ల నుండి ప్రసంగాలు మరియు మెంటరింగ్ సెషన్‌లు జరిగాయి. సబ్జెక్ట్ నిపుణులు తమ జ్ఞానాన్ని పంచుకున్నారు. విద్యార్థులను ప్రోటోటైప్ డెవలప్‌మెంట్‌లో శ్రేష్ఠత కోసం ప్రయత్నించేలా ప్రేరేపించారు, రాబోయే జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ కాంపెండియంలో పాల్గొనమని వారిని ప్రోత్సహిం చారు. విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించి, సలహాదారుల నుంచి సూచనలు తీసుకున్నారు. రెండవ రోజు నిపుణుల చర్చలు, సిమెంట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సందర్శన ఉంటుంన్నారు. ఈ కార్యక్రమాన్ని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్‌లో డీన్ ఆర్ అండ్ సి ప్రొఫెసర్ వి టి సోమశేఖర్, సిఐఐ హెడ్ ప్రొఫెసర్ రవి కుమార్ జాటోత్, ప్రొఫెసర్ పి సంపత్‌కుమార్ సమన్వయం చేస్తారన్నారు.

తాళ్ల పద్మావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్ ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట మండలం సోమిడి లోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్‌ను తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ తాళ్ల మల్లేశం టాస్క్ మార్గదర్శకత్వంలో ఎస్ఏపి ఇండియాకోడ్ ఉన్నతి ఈడియు నెట్ స్పాన్సర్ చేయగా 20 లక్షలకు పైగా విలువైన డేటా అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ల్యాబ్‌ను ప్రారంభించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్‌ను పొందిన తెలంగాణలోని కేవలం 16 కాలేజీలలో ఒకటిగా తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ని ఎంపిక చేసినందుకు స్పాన్సర్‌లందరికీ కాలేజీ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ ల్యాబ్ స్థాపన కేవలం ల్యాబ్ ఇన్‌స్టాలేషన్‌ను మాత్రమే కాకుండా అన్ని సంవత్సరాల ఇంజనీరింగ్‌ను కవర్ చేస్తూ ఉపాధ్యాయులు , విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, డీన్ డాక్టర్ శ్రీనివాస్ రావు, టాస్క్ రీజనల్ కో-ఆర్డినేటర్ రామకష్ణ, శిక్షణ కార్యక్రమ మార్గదర్శకులు పవన్ సాయి, మానిక్ దేవ్, టీపీఓ అజిత్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.